ANDHRA JYOTI; Vijayawada. Regd. No. H 543 ఉదయం 122140 Telephone: 4545

File Copy
Dept. of Information and Public Relations, Hyd.

శ్రీ స్వదేశి ఆభరణములు అందమైనవి గ్యారంటీగలవి
శ్రీస్వదేశి గోల్డు కవరింగ్ వర్క్సు
దుకలపూడి, P.O. మచిలీపట్నం-3. (A.P.)

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

అతిప్రాచీనమైన గుహా శిల్పాలు

మాస్కో, సెప్టెంబరు 16— క్రీస్తుకు పూర్వం 3000-4000 మధ్య కాలానికి చెందిన గుహాశిల్పాలను సోవియెట్ పురావస్తు శాస్త్రజ్ఞులు ఇటీవల కనుగొన్నారు. కజక్‌స్తాన్‌లోని హంతావు పర్వతాలలో ఇప్పటివరకూ మరుగుపడిపోయి వుండిన ఈ గుహాశిల్పాలను నవ శిలా యుగానికి చెందిన వేటగాళ్లు చెక్కారు. వారు దేశద్రిమ్మరులుగా తిరుగుతూ వుండేవారు.

సంపుటి 7 :: సంచిక 78 | విజయవాడ, సెప్టెంబర్ 17, 1966 శనివారం | 6 పేజీలు :: 10 పైసలు

కాశ్మీర్‌లో విధ్వంసక కార్యక్రమాలకు పాక్ కొత్త పన్నాగం

ఇటీవల పట్టుబడిన విద్రోహుల ముఠా వెల్లడించిన విశేషం

ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీలో 11 వ స్థానం విషయమై తన రాజీ ప్రయత్నాలను తుదివరకు కొనసాగించగలనని శ్రీ కామరాజ్ ప్రకటించారు

పోలీసు ఇన్‌స్పెక్టర్ - జనరల్ ప్రకటన

శ్రీనగర్, సెప్టెంబర్ 16—

కాశ్మీర్‌లో అనిశ్చితపరిస్థితిని సృష్టించడమే పాకిస్తాన్ విద్రోహుల ముఠా లక్ష్యమైనట్టు వారిపై విచారణ జరపిన అధికారులు ఒక నిర్ణయానికి వచ్చారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఇ. ఎస్. మోడక్ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ బుధవారం పట్టబడిన వల్లూరు విద్రోహుల తాము పాకిస్తాన్ ఆదేశాలపై పనే ఇక్కడకు వచ్చినట్టు అంగీకరించారని చెప్పారు.

కాశ్మీర్‌లో భయోత్పాతాన్ని సృష్టించ వలసిందిగాను, విద్రోహ కార్యకలాపాలను జరపవలసిందిగాను తమను పాకిస్తాన్ ఆదేశించినట్లు వారు ఒప్పుకొన్నట్టు ఆయన చెప్పారు.

బుధవారంతో అమరనాథ్ తుదిచిహ్నం జరిగినదని అంతకుమించి కాశ్మీర్‌లో విద్రోహులు లేరని తాను భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఆ విద్రోహుల మొత్తం పదిమంది వుండవచ్చునని తొలివార్తలనుబట్టి భావించడం జరిగినదని, ఆ తర్వాత వారి అయిదు గురు మాత్రమేనని స్పష్టమైనదని వారిలో ఒకరు పోలీసులతో జరిగిన సంభాషణలో మరణించారని శ్రీ మోడక్ చెప్పారు.

ఈ విద్రోహుల ముఠాలో నాల్గవవ్యక్తి పేరు ఘులామ్ మహమ్మద్ అని అతను బారముల్లా సమీప గ్రామానికి చెందినవాడని, విద్రోహ కార్యకలాపాలలో ప్రత్యేక శిక్షణ పొందడానికి కొంతకాలం పాకిస్తాన్‌లో వున్నాడని ఆయన అన్నారు.

కొన్ని వార్తలను బట్టి పాకిస్తాన్ విద్రోహులముఠా దాదాపు 45 రోజుల లోయలో వున్నట్టు తెలుస్తున్నదని, అదే కాలంలో శ్రీనగర్ కూడా వచ్చి వుండవచ్చునని ఆయన అన్నారు.

ఆ ముఠా దగ్గర లభించిన కొన్ని పత్రాలను బట్టి కాశ్మీర్‌లో అనిశ్చిత పరిస్థితిని సృష్టించడానికి పాకిస్తాన్ పాలకులు చేస్తున్న ప్రయత్నాలలో భాగమని స్పష్టమౌతున్నట్టు ఆయన చెప్పారు.

విద్రోహులు తరచివేసిన హెడ్ కానిస్టేబుల్ అనర్‌దంద్ కళేబరాలలో అతనికి 20 తూటాపోట్లకు గురి అయినట్టు వెల్లడైనదని శ్రీ మోడక్ చెప్పారు. ఈ విద్రోహ ముఠాలో ఒకనిని వెన్నాడి అతని జాడను తెలుసుకొన్నందువల్లనే అనర్‌దంద్‌ను హత్యచేయడం జరిగినదని, ఇది నిర్దిష్ట పథకం ప్రకారం జరిగినదని ఆయన అన్నారు.

విద్రోహుల ముఠా విచారణకొనసాగుతున్నదని ఇది పూర్తి అయిన తర్వాత మరికొన్ని వివరాలు వెల్లడి కాగలవని ఆయన అన్నారు.

ఈ ముఠాను తుదిచిహ్నపెట్టిన కాశ్మీర్ సాయుధ పోలీసులు, స్థానిక పోలీసులు ప్రతిభావంతంగా పనిచేశారని ఆయన పేర్కొన్నారు. పోలీసు కక్షలకూడా విద్రోహులను పట్టుకొనడంలో సహాయపడినవని ఆయన చెప్పారు.

ఇది శాంతిభద్రతలను పరిరక్షించిన సమస్య కాబట్టి సైనికుల సహాయం కోరలేదని ఇన్‌స్పెక్టర్ జనరల్ చెప్పారు.

ఈ విద్రోహులకోసం 400 దరదపు మైళ్ళప్రాంతాన్ని పోలీసులు గాలించడం జరిగినదని ఆయన చెప్పారు.

ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయం

ప్రదేశ్ కాంగ్రెసు సన్నాహాలపై ముఖ్యమంత్రి వివరణ

విజయవాడ, సెప్టెంబరు 16 — వచ్చే సాధారణ ఎన్నికలలో అసెంబ్లీ, లోకసభ స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించేందుకు సంబంధించిన ప్రాథమిక వ్యవహారాలను పరిశీలించేందుకు 20వ తేదీన ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సమావేశం జరగగలదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి నేడిక్కడ తెలిపారు.

పోటీ చేయదలచిన అభ్యర్థులనుంచి దరఖాస్తులను స్వీకరించేవిధానంగురించి చర్చించడం జరుగుతుంది.

నవంబర్ 10-15 తేదీలలో అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు గడువును నిర్ణయించే అవకాశం వున్నది.

కాంగ్రెసు టికెట్టును కోరుతూ దరఖాస్తులను పెట్టుకొనేవారు చెల్లించవలసిన రుసుము వందరూపాయలనుంచి రెండువందలకు హెచ్చించాలనే ప్రతిపాదన వున్నది.

అయితే టికెట్లు దొరకకపోయినవారికి తిరిగి ఆ సొమ్మును ఇవ్వను చేయబోరట.

ఏ.ఐ.సి.సి. పక్షాన కానిస్టాపై చర్చిన అభివర్ణనం గురించి ఆయన ప్రస్తావించి ఇరువర్గాల వారికి సంబంధించిన పక్షాలను తొలగించడం జరిగినదని అన్నారు. ఉభయులకు చెందిన వారిని సమానంగా తొలగించాలని అన్నారు.

తన పక్షం బలంగా లేకపోలేదని పైగా అదనంగా బలం చేకూరినదని ప్రత్యర్థి వర్గవారు కొందరిని త్రిప్పుకొనడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఎలెక్షన్ కమిటీలో ఏర్పడిన విశేషాల దృష్ట్యా రెండు కానిస్టాను కేంద్ర ఎలెక్షన్ కమిటికి పంపే అవకాశం కలదని ప్రశ్నించగా అట్టి అవకాశం లేదని స్పష్టపరచారు.

మేనాటి స్థానాలవిషయంలో పెద్దఅంతరం తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జనరల్ ఎన్నికలు

ఫిబ్రవరి 22, 24, 26

హైదరాబాద్, సెప్టెంబరు 16— ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఫిబ్రవరి 22, 24, 26 తేదీలలో జనరల్ ఎన్నికలు జరగాలని కాబ్మాలికంగా నిర్ణయించబడింది.

ఎన్నికల ప్రధానాధికారి శ్రీ శ్రావన్ కుమార్ పత్రికలవారికి ప్రవచిస్తూ ఆ మూడు రోజులలో మొత్తం 287 అసెంబ్లీ సీట్లకు, 41 లోకసభ సీట్లకు ఎన్నికలు జరగగలవన్నారు.

అన్ని జిల్లాలలోకంటే హెచ్చు నియోజక వర్గాలు గుంటూరులో వున్నవి. అక్కడ మొత్తం 24 నియోజక వర్గాలు.

ఆదిలాబాద్, ఖమ్మంజిల్లాలో అతితక్కువ నియోజక వర్గాలున్నవి. అక్కడ ఒక్కొక్క జిల్లాలో ఎనిమిది నియోజక వర్గాలే వున్నవి.

1962 ఎన్నికలలో పోలింగ్ మొత్తం ఏడు రోజులపాటు జరగగా ఇప్పటి కార్యక్రమం ప్రకారం మొత్తం రాష్ట్రంలోనే ఈసారి మూడు రోజులలో పోలింగు పూర్తిఅయి ఆ తర్వాత ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

మొత్తం ఓటర్ల సంఖ్య 2.8 కోట్లుగా అంచనా వేస్తున్నారు. 1962 లో ఈ సంఖ్య 1.9 కోట్లు.

నాగపూర్‌లో వ్యాపార సంస్థల మూసివేత

ధరల అదుపుకమిటీ 'విదర్భబంద్' ఫలితంగా

విద్యాసంస్థలు, అత్యవసరమైన సర్వీసులు మామూలుగానే పనిచేస్తున్నట్టు వార్త

నాగపూర్, సెప్టెంబర్ 16—

ధరల పెరుగుదల విరోధక కమిటీ విజ్ఞప్తి ననుసరించి జరిగిన "విదర్భ బంద్" ఫలితంగా నగరంలో వ్యాపారం స్తంభించి పోయింది.

ప్రధానంగా ఇత్వారి, గాంధిబాగ్, మహాల్ పేటబుద్ధి ప్రాంతాలలో వ్యాపార సంస్థలన్నింటివి మూసివేశారు.

నగరంలోని రెండు జౌళిమిల్లులు మొదటి షిఫ్టుకో తక్కువ పిల్బందితో పనిచేస్తున్నాయి. బంద్‌కు బలపరుస్తున్న విదర్భ జౌళి కార్మికుల సమాఖ్య రెండుమిల్లులలోను 80 శాతం కార్మికులు హాజరుకాలేదని ప్రకటించింది.

నగరంలో బస్సుల రాకపోకలు, అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర బస్సుల రాకపోకలు ఎట్టి అంతరాయం కలగలేదు.

సిటీ బస్సులు, సైకిళ్రిక్షాలు మామూలుగానే తిరుగుతున్నవి.

వామపక్షాలకు చెందిన కార్యకర్తలు వివిధ ప్రాంతాలలో జట్టులు, జట్టులుగా ఊరేగింపులు జరిపి దుకాణాలను మూసివేయవలసినదిగా వ్యాపారులకు విజ్ఞప్తిచేస్తూ వివాదాలు చేశారు.

నగరం మధ్యలో వున్న పెండి, ప్రత్తి మార్కెట్టులను నేడు తెరవలేదు.

బంద్ విజ్ఞప్తిని భారత కమ్యూనిస్టుపార్టీ దానికి సంబంధించిన కార్మిక సంఘాలు, హిందూమహాసభ స్థానిక యూనిట్ బలపరచాయి. దీన్ని కాంగ్రెసుపార్టీ, రిపబ్లికన్‌పార్టీ, జనసంఘం, బి. ఎస్. టి. యు. సి. విద్యార్థి కాంగ్రెసు నాగపూర్ శాఖ వ్యతిరేకించాయి.

నగరంలో విద్యా సంస్థలు తదితర అత్యవసర సర్వీసులు మామూలుగానే పని చేస్తున్నాయి.

విమాన ప్రమాదం

స్పెయిన్‌లో

మాడ్రిడ్, సెప్టెంబర్ 16 — స్పానిష్ ఎయిర్‌లైన్స్‌కు సంబంధించిన ఒక విమానం తనదేశపు తమీసంలో నేడు సముద్రంలో కూలిపోయినది.

అయితే మొత్తం 24మంది ప్రయాణీకులలో 23మందిని చేపలుపట్టే పడవలవారు రక్షించినట్టు ఎయిర్‌లైన్స్ ప్రతినిధి తెలిపారు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశం సంతృప్తికరంగా సమాప్తి

లోగడకంటె బలీయమైన సంస్థగా రూపొందినదని ముగింపు ప్రసంగంలో ప్రధాని విల్సన్ ఉద్ఘాటన

తుది ప్రకటనలో ఇండో-పాక్ వివాదాలను చేర్చడానికి పీర్జాదా విఫలయత్నం

లండన్, సెప్టెంబర్ 16—

రొడీషియా సమస్యపై తీవ్రమైన చర్చ జరిగినప్పటికి కామన్వెల్తు రాజ్యాల సభ సంతృప్తికరమైన వాతావరణంలో ముగిసినట్టు పి.టి.ఐ. విలేకరి జి. బి. మల్కాని వ్రాస్తున్నాడు. కామన్వెల్తు సభను ప్రధాని విల్సన్ ముగిస్తూ కామన్వెల్తు లోగడకంటె పటిష్ఠమైనదిగా రూపొందినదని చెప్పారు.

అంతకుముందు భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రసంగిస్తూ కామన్వెల్తు దేశాల వాయుసేనకు ఇచ్చిన ఆతిథ్యానికి తదితర ఏర్పాట్లకు ప్రధానుల తరపున బ్రిటిష్ ప్రధాని విల్సన్‌కు కృతజ్ఞత తెలిపారు.

కామన్వెల్తు దేశాలమధ్య సంప్రీతావరం, సహకారం కావలసివచ్చినదని ఆయన అన్నారు.

సమావేశం ముగింపు సందర్భంలో మాత్రం కామన్వెల్తు రాజ్యాల ప్రతినిధులమధ్య కొద్ది విభేదాలు పొడసూపినవి. కామన్వెల్తు రాజ్యాల సంయుక్త ప్రకటనలో ఇండో-పాకిస్తాన్ వివాదాలను చేర్చడానికి పీర్జాదా ప్రయత్నించినప్పుడు ద్వైపాక్షిక వివాదాలను సంయుక్త ప్రకటనలో చేర్చడం దాని సంప్రదాయానికి అనుగుణంగా లేదని, శ్రీ స్వరణ్‌సింగ్ ఆక్షేపించారు.

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి పీర్జాదా ప్రతిపాదనపై చర్చ జరుగుతుండగా ఆఫ్రికా నుంచి వచ్చిన రెండు దేశాల ప్రతినిధులు ఒక ఆసియాదేశం ప్రతినిధి "మీ పొరుగు దేశం ప్రతినిధి గొడవ ఏమిటి?" అని ప్రశ్నించి చీటీలను భారత ప్రతినిధి వర్గానికి పంపినట్టు తెలుస్తున్నది.

1961 లో దక్షిణాఫ్రికాపై జరిగిన కామన్వెల్తు సమావేశంకంటె రొడీషియా సమస్యపై పెద్దపట్టు ఎదుర్కొనవలసి వచ్చినదని అనుభవజ్ఞులైన కామన్వెల్తు వర్గాలవారు చెప్పారు.

ఇండియాకు సింగపూర్ ప్రధాని జోహార్లు

ఇండియాకు సింగపూర్ ప్రధాని లీ కువాన్‌యూ జోహార్లర్పిస్తూ ఉపఖండానికి, విస్తృత వైశాల్యం, వనరులు కలిగివున్నప్పటికి ఇండియా అభివృద్ధిలో ముఖ్యంగా ఆసియన్ దేశాలతో స్నేహసంబంధాలు కలిగివుండాలని అభిలషిస్తున్నదని అన్నారు.

కామన్వెల్తు రాజ్యాల సభలో ఇండియాకు ఆఫ్రికన్ దేశాలతో సన్నిహిత సంబంధాలు ఏర్పడినవని.

ఆఫ్రికన్ రాజ్యాల సమావేశానికి శ్రీ స్వర్ణసింగ్‌ను ఆహ్వానించి, అసమావేశానికి అధ్యక్షుడుగా నియమించారు. పట్టనవక విధానాలవల్ల ఆయన అభిప్రాయాలు ఆఫ్రికన్ దేశాల ప్రతినిధులను ముగ్ధులిన్నాయి.

బ్రిటిష్ మంత్రివర్గం ప్రత్యేక సమావేశం

22 దేశాల కామన్వెల్తు సమావేశం నిర్ణయాల దృష్ట్యా రొడీషియా స్వాతంత్ర్య సంక్షోభాన్ని గురించి చర్చించడానికి మంత్రివర్గం ప్రత్యేక సమావేశాన్ని విల్సన్ నేడు ఏర్పాటు చేయగలరని అనుకొంటున్నారు.

ఈ సమావేశంలో రొడీషియాపై బ్రిటన్ కొత్త పథకాన్ని గురించి బ్రిటిష్ గవర్నర్ సర్ హంఫ్రీ గిల్స్‌తో చర్చించడానికి రొడీషియా వెళ్ళిన బ్రిటిష్ ఉన్నతోద్యోగి నివేదికను పరిశీలించగలరని అనుకొంటు

మిగాతా 4 వ పేజీలో

రొడీషియాపట్ల బ్రిటన్ వైఖరిలో మార్పు

దక్షిణాఫ్రికా కొత్తప్రధాని అయోమయస్థితి

సిడ్నీ, సెప్టెంబర్ 16—

దక్షిణాఫ్రికా ప్రధానిగా పదవీ స్వీకారం చేసిన మూడు రోజులకే జాన్ ఫోర్‌స్టర్ రొడీషియా విషయంలో బ్రిటన్ వైఖరిలో వచ్చిన మార్పు ఫలితంగా శక్తివంతమైన నిర్ణయాలను ఎదుర్కొనవలసివచ్చింది.

కానిస్టాపై పాలకులు తమ తిరుగుబాటుకు స్వస్తిచెప్పకపోతే వమికి ద్వారా తాను అంతమొందించడానికి యత్నింపగలనని బ్రిటన్ చేసిన హెచ్చరిక దక్షిణాఫ్రికాకు సమ్మతమని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

బ్రిటన్ తుది హెచ్చరికపై ఇంతవరకు ఎట్టి అధికార వ్యాఖ్యగాని, పత్రికలలో సంపాదకీయ వ్యాఖ్యగాని వెలువడలేదు

అయితే తన ముందు ప్రధానిగావున్న వెర్వోర్డ్ విధానాలనే అనుసరించదలచి కట్టుబడివున్న ఫోర్‌స్టర్ రొడీషియాపట్ల దక్షిణాఫ్రికా వైఖరిలో మార్పు తేగలదని అంచేసే అవకాశం కనబడటంలేదు

రొడీషియాపైగాని, మరే దేశంపైగాని పడిందనే ఆంక్షలను తాను పాటించబోనని డాక్టర్ వెర్వోర్డ్ అధికారంగా లోగడ పకటించాడు అంటే ఈ ఆంక్షలు దక్షిణాఫ్రికాకుకూడా విస్తరించబడే అవకాశం ఉన్నదన్నమాట.

ఇప్పుడు ఫోర్‌స్టర్ కూడా యిదే వైఖరిని అవలంబిస్తాడా అన్నదే నేడు ప్రశ్న.

ఇట్లీవల దక్షిణాఫ్రికా తన పెట్రోలు నిల్వలను పెంపొందించుకొనడాన్నిబట్టి ఇంకా పెట్రోలు గనులకోసం అన్వేషించడాన్నిబట్టి ఈ అవకాశం వున్నదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కామన్వెల్తు సంయుక్త ప్రకటన వెలువడడానికి పూర్వం మొన్న ప్రచురణానికి అనుకూలంగావున్న "డీబ్రేరీ"అనే వార్తాపత్రిక ఒక సంపాదకీయంవ్రాస్తూ, సమితిద్వారా ఆంక్షలను విధిస్తే దక్షిణాఫ్రికా, పోర్చుగల్‌తో సంఘర్షణ ఏర్పడగలదని, అదే సంభవిస్తే ముందుగా బ్రిటిష్ ఆర్థికవ్యవస్థ దెబ్బతినగలదని పేర్కొన్నది.

అయితే యిలాంటి చర్యలవల్ల దక్షిణాఫ్రికా ఆర్థికవ్యవస్థకూడా విశేషంగా దెబ్బతినగలదని పరిశీలకుల అంచనా.

1966-67 గ్రామీణ గృహనిర్మాణ పథకానికి అమలుపరచే నిమిత్తం పురుషోత్తమ్ ప్రత్యేకానికి కేంద్రం యాభైవేల రూపాయల మేరకు అప్పును మంజూరుచేసినట్టు సూచిస్తే వార్త.

పొగాకులు క్రమమగు పద్ధతిలో పూర్తిగా పదును పరచబడి, సున్నితమైన రుచితో బంగారు రంగుగల శ్రేష్ఠమగు, మేలైన వర్జీనియా పొగాకు ఆకులు.
మిశ్రమము చక్కటి సువాసన, ఉత్తమమైన రుచి వచ్చుటకు నిపుణులచేత సరియైన పాళ్లలో, సరియైన పొగాకుల మిశ్రమము.
ఘాటుతనము ఎంతో ఘాటుగా కాకుండా, ఎంతో సున్నితంగా కాకుండా, కాల్చుటకు చాలా మంది తమ సంతృప్తికొరకు కోరే, సరియైన ఘాటుతనము.
ప్యాకింగ్ మీ సంతృప్తికొరకై, పూర్తిగా తాజాదనాన్ని, సువాసనను నిలబెట్టుటకు ఆకర్షణీయమగు, ఆధునికమైన ప్యాకింగ్.
పనామా
Panama 20 CIGARETTES
భారత దేశమంతటి అట్టి పరిశ్రమలో పెద్ద స్వదేశీయ సంస్థ
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి-56

1966 సెప్టెంబర్ 17 శనివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
భాద్రపద శుద్ధ తదియ
తదియ : సా 2.05 చిత్త : సా 2.07
వర్జ్యం : రా 7.19 నుంచి 8.48 వరకు

1966 సెప్టెంబర్ 18 ఆదివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
భాద్రపద శుద్ధ చవితి
చవితి : సా 11.28 స్వాతి : సా 12.18
వర్జ్యం: సా 5.38 నుంచి 7.09 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

బ్రిటన్ తుది హెచ్చరిక

రొడీషియాకు బ్రిటన్ తుది హెచ్చరిక చేసింది. తిరుగుబాటును విరమించి లొంగిరావడానికి ఒక గడువు పెట్టింది. ఆ గడువు తీరిన తర్వాత తాను తీసుకోదలచిన చర్యలనుకూడా విస్పష్టంగా ప్రకటించింది. ఈ మేరకు లండన్‌లో మొన్న ముగిసిన కామన్వెల్త్ ప్రధానుల సమావేశం విజయవంతమైనట్టే.

సమావేశం ప్రారంభంలో బ్రిటన్ వైఖరి వేరు. అది ముగిసేనాటికి దాని వైఖరి వేరు. ఈ పది రోజులలో దాని ధోరణిలో చాలా మార్పు వచ్చింది. ఈ మార్పు రావడానికి తాము కారకులైనందుకు, తమ కృషి సఫలమైనందుకు కామన్వెల్త్ ప్రధానులు సంతోషించవలసిందే.

రొడీషియాలోని శ్వేత జాతి ప్రభుత్వం తనకు తాను గా ప్రకటించుకున్న స్వాతంత్ర్యాన్ని తుదముట్టించడానికి బ్రిటన్ ప్రస్తుతం గైకొంటున్న చర్యలు బొత్తిగా నిరుపయోగమని, ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే బలప్రయోగం చేయాలని కామన్వెల్త్‌లోని ఆఫ్రో-ఆసియన్, కారిబియన్ దేశాల ప్రధానులు బ్రిటన్‌పై ఒత్తిడి తీసుకువచ్చారు. వారి ఒత్తిడిని మొదట బ్రిటన్ వ్యతిరేకించింది. బల ప్రయోగ ప్రతిపాదనను పూర్తిగా త్రోసివుచ్చింది.

అయినా, చివరకు ప్రధాని విల్సన్ లొంగిరాక తప్పలేదు. కామన్వెల్త్ సయితం విచ్ఛిన్నమైపోయే ప్రమాద మేర్పడింది. దీన్ని వారించడానికిగాను, కనీసపు చర్యగా రొడీషియాకు అల్టిమేటం జారీ చేయడానికి విల్సన్ అంగీకరించారు. ఇది కామన్వెల్త్ దేశాలకు కొంతలో కొంతైనా సంతృప్తి కలిగించగల పరిణామమే.

కామన్వెల్త్‌లోని అధిక సంఖ్యాక దేశాలు సూచించిన మేరకు, రొడీషియాలో శ్వేతజాతి ప్రభుత్వం తిరుగుబాటు అంతం కానంతవరకు దానికి స్వాతంత్ర్య మిచ్చే ప్రసక్తి లేదని విల్సన్ స్పష్టం చేశారు. ముందుగా తిరుగుబాటును విరమించాలి. బ్రిటిష్ గవర్నరు ఆధ్వర్యాన అన్ని జాతులకు ప్రాతినిధ్యం వుండే ప్రభుత్వం ఏర్పడాలి. ఆ ప్రభుత్వంతో స్వాతంత్ర్య ప్రదానానికి సంబంధించిన ఒప్పందాన్ని బ్రిటన్ చేసుకుంటుంది. ఆ ఒప్పందాన్ని స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యంగా జరిగే రిఫరెండంలో రొడీషియన్ ప్రజలు ఆమోదించాలి. ఇది జరిగేవరకు స్వాతంత్ర్య ప్రదానం ప్రసక్తి రాదు.

ఈ షరతులను అంగీకరించడానికి స్మిత్ ప్రభుత్వానికి బ్రిటన్ ఈ సంవత్సరం ఆఖరు వరకు గడువిచ్చింది. ఈలోగా ఒప్పుకొనకపోతే, కామన్వెల్త్ దేశాల సహాయంతో ఈ సమస్యను భద్రతాసంఘానికి బ్రిటన్ తీసుకువెడుతుంది. రొడీషియాపై నిర్బంధంగా కీలకమైన ఆర్థిక ఆంక్షలు విధించాలని కోరుతుంది.

ఇదీ బ్రిటిష్ ప్రధాని తన కామన్వెల్త్ విమర్శకులను సంతృప్తి పరచడానికి తయారు చేసిన పథకం. దీనితో వారుకూడా తమ వాదం చాలవరకు నెగ్గినందుకు సంతృప్తి పడినట్టే కనిపిస్తున్నది.

బ్రిటన్ షరతులను స్మిత్ ప్రభుత్వం ఖాతరు చేయదనే నిర్ధారణగా చెప్పవచ్చు. ప్రధానుల సమావేశంలో ఆఫ్రేషియన్ ప్రతినిధుల తీవ్ర ప్రసంగాలను కాను లెక్కచేసేది లేదని ఇయాన్ స్మిత్ చెప్పనే చెప్పాడు. రొడీషియాలో ఆఫ్రికన్ మెజారిటీ ప్రభుత్వం ఏర్పడడానికి శ్వేత జాతి ఒప్పుకోదు.

కాగా, బ్రిటన్ పథకం ప్రకారం ఆర్థిక ఆంక్షలే ఇక మిగిలిన మార్గం. బ్రిటన్ ఇప్పుడు కొనసాగిస్తున్న ఆంక్షలు రొడీషియాను ఏమాత్రం కదిలించలేకపోయాయి. కాని, కొత్త పథకం ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఆంక్షలు విధించినట్టయితే రొడీషియా ఆర్థిక వ్యవస్థకు పెద్దదెబ్బతగలవచ్చు. భద్రతాసంఘం ఆదేశించే పక్షంలో, ఇప్పుడు రొడీషియాకు అండగా నిలచిన దక్షిణాఫ్రికా, పోర్చుగల్‌కూడా ఆంక్షలలో పాల్గొనేటట్టయితే, రొడీషియాలోని శ్వేతజాతి కాళ్ళ బేరానికి రాగల అవకాశం వుంది. కాని, దక్షిణాఫ్రికా, పోర్చుగల్‌లు భద్రతాసంఘం ఆదేశాన్ని మన్నిస్తాయా? లేనిచో, వాటిని కూడా ప్రపంచ దేశాలు బహిష్కరించవలసి వస్తుందా? ఇంతకూ, నిర్బంధంగా ఆంక్షల విధింపుపై బ్రిటన్ నిజంగా చిత్తశుద్ధితో, పట్టుదలతో వ్యవహరిస్తుందా? లేక ఏదో విధంగా కాలయాపనకై బ్రిటన్ ఈ పథకాన్ని తలపెట్టిందా? ఇవన్నీ వేచిచూడవలసిన విషయాలు.

రోదసిలో మూడు రోజులు

మూడు రోజులపాటు రోదసిలో జెమినీ నౌకాయానంచేసి, మరికొన్ని అపూర్వ ప్రయోగాలు జరిపి, అమెరికన్ అంతరిక్ష యాత్రికులు ఛార్లెస్ కాన్రాడ్, రిచర్డ్ గోర్డన్ దిగివచ్చారు. ఈ ప్రయోగంతో అమెరికా చంద్రమండల యాత్రా లక్ష్యంవైపు ఇంకొక ముందడుగు వేసింది.

జెమినీ-11 రోదసీ నౌకలో ప్రవేశించిన 80 నిమిషాలలోనే, మొదటి పరిభ్రమణం పూర్తి కాకుండానే, అంతకుముందే ప్రయోగించిన ఎజీనా రాకెట్‌తో అనుసంధానం సాధించింది. ఇదొక గొప్ప విశేషం. మానవుని చంద్రమండల యాత్రా ప్రయత్నంలో విధిగా చేయవలసిన ప్రయోగం. ఈ ప్రక్రియ అమెరికాకు పూర్తిగా లభ్యమైనట్టు దీనివల్ల గ్రహించవచ్చు.

ఎజీనా రాకెట్ జెమినీ-11 ను, దానిలోని యాత్రిక ద్వయాన్ని 850 మైళ్ళ ఎత్తుకు తీసుకుపోయింది. ఇదికూడా అపూర్వ విశేషమే. అక్కడినుంచి వారు వాతావరణపు అడ్డంకి లేకుండా ఆకాశాన్ని, నక్షత్రాలను ఫోటోలు తీశారు.

కాని, రోదసిలో నడకను మాత్రం వారు అనుకున్న విధంగా సాగించలేక పోయారు. కొన్ని గంటలపాటు గోర్డన్ రోదసిలో పాదయాత్ర చేయవలసి వుండగా, కొద్ది నిమిషాలలోనే అతనికి అలసట, కలిగింది. ఉష్ణ తీవ్రతకు కూడా తట్టుకోలేక పోయాడు.

చంద్రమండలానికి వెళ్ళడానికి, తిరిగి రావడానికి ఈ విధంగా రోదసిలో ఇష్టమైనంత సేపు నిలబడడం, నడవడం అవసరం. ఇది నిరపాయకరంగా జరిగేట్టు చేస్తే అమెరికా మరొక పెద్ద అవరోధాన్ని అధిగమించినట్టే.

"నలుగురితో పాటు...."

సిగరెట్లు కాల్చేవారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు లెక్కువని ఇంతవరకు వైద్యులు భయపెడుతున్నారు. ఇకపై వారు నిశ్చింతగా వుండవచ్చు.

గ్లాస్గో డాక్టరొకడు పరిశోధనలు జరిపి తేల్చినదాన్నిబట్టి—మానసిక బాధలు, చికాకులవల్ల క్యాన్సర్ రావచ్చునట. ఈనాడు ప్రపంచంలో బాధలు, చికాకులు లేని దెవరికి? ప్రతివాడికి పొద్దున లేచిన దగ్గిరనుంచి ఏదో ఒక బాధ, చికాకు తప్పదుగదా?

బాధలు, మనోవేదనలు బయటికి చెప్పుకోలేక దిగమ్రింగేవారికి క్యాన్సర్ రావచ్చునట. ప్రతివాడికి ఏదో బాధవున్నప్పుడు, ఎవరిబాధ లెవరు వింటారు? విసే ఓపిక ఎవరి కుంటుంది?

భార్యలతో తగవులాడే వారికి కూడా క్యాన్సర్ రావచ్చునట. ఇదీ అంతే. భార్యలతో దేనికో ఒకదానికి పేచీపడని పెద్దమనిషి ఎవడుంటాడు?

మొత్తంపై, గ్లాస్గో డాక్టరు చెప్పిన క్యాన్సర్ అవకాశాల లక్షణాలు ప్రపంచంలో అత్యధిక సంఖ్యాకులకు వర్తిస్తాయి. అంటే దాదాపు ప్రతివాడికి క్యాన్సర్ రాగల అవకాశం ఏదో విధంగా వుంటుం దన్నమాట.

అయినప్పుడు వ్రత్యేకించి సిగరెట్లు కాల్చేవారు మాత్రమే క్యాన్సర్‌కు భయపడవలసిన అవసరం ఏముంది? నలుగురితోపాటు నారాయణా!

అయూబ్‌కు మాస్కో, వాషింగ్టన్‌ల హెచ్చరిక

పాకిస్తాన్ ధోరణిలో కొంత మార్పు కనిపిస్తున్నది కాశ్మీర్‌ను బలప్రయోగంద్వారా కలవుకోవాలనే తమ వైఖరిని ప్రాచ్య,పాశ్చాత్యరాజ్యాలు అమోదించకపోవడం ఆ మార్పుకు గుర్తింపనట్టున్నది.

అయితే, సాధ్యమైనంత తరచుగా, పిలైనప్పుడెల్లా కాశ్మీర్ సమస్యను ఏదో విధంగా పైకి తీసుకురావాలన్న ధోరణిని పాకిస్తాన్ వ్యక్తంచేస్తున్నది. ఈ రావణాసురుని కాష్ఠం ఆలా మండుతూ వుండకపోతే, ప్రపంచం తనను గుర్తించకపోదని పాకిస్తాన్ అభిప్రాయం.

కాని, కాశ్మీర్‌పై కొత్తదాడి చేయాలని తాను చేస్తున్న ప్రయత్నాలకు వాషింగ్టన్, మాస్కోల నుంచి వచ్చిన వ్యతిరేకత పాకిస్తానీయులకే ఆశ్చర్యం కలిగించివుండాలి. కాశ్మీర్ సమస్యపై ఉద్రేక పడవలదని అయూబ్‌కు వాషింగ్టన్, మాస్కోల నుంచి సందేశాలు చేరినట్టు ఢిల్లీకి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి. పాకిస్తాన్ శ్రేయస్సు దృష్ట్యానే అని తన పరిహద్దులలో శాంతిని పరిరక్షించాలని కోరుతున్నట్టు ఈ దేశాలు స్పష్టం చేశాయి. ఎందువల్లనంటే, ఈ సమస్యలో పాకిస్తాన్‌కు పెద్ద యెత్తున వచ్చిన విదేశీ సహాయం ఇమిడివున్నది. పాకిస్తాన్‌కు మరింతగా సహాయం చేయడానికి రష్యా ముందుకువస్తుండగా, అక్కడ పారిశ్రామిక, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులలో పెట్టుబడి పెట్టడానికి అమెరికా ఉద్యుక్త మవుతున్నది.

కాగా, ఈ సమయంలో కాశ్మీర్‌పై పాకిస్తాన్ కొత్తగా దాడికి ఉద్యుక్తం కావడం అగ్ర రాజ్యాలకు యిష్టంలేదు. అంతేకాక, వివాదాలలోకి దిగకుండా, ఆర్థిక అభివృద్ధికోసం కృషిచేయవలసిందిగా పాకిస్తాన్‌కు బ్రిటన్ ఎప్పుడూ సలహా లిస్తున్నది.

రక్షణ దినోత్సవం

పోతే, ఇటీవల పాకిస్తాన్‌లో జరిగిన "రక్షణ దినోత్సవం" గురించి ఇక్కడ ప్రస్తావించవలసి వుంది. ఇండియాలో కనక ఉద్రిక్తతలను రెచ్చగొడితే, పాకిస్తాన్‌కు దాలాచిక్కులు వచ్చివుండేవి. కాబట్టి, ఆ దినోత్సవాన్ని వ్రశాంతంగా జరుపుకొనవలసిందిగా రావల్పిండిలోని పాశ్చాత్య, రష్యన్ రాయబార కార్యాలయాలవారు పాకిస్తాన్‌కు సలహా లిచ్చారు. మిత్రరాజ్యాల సలహాను భారతు చేయకపోవడం తనకు మంచిదికాదని పైకి వివరాడైన ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ గుర్తించాడు. అందువల్లనే, కాశ్మీర్ సమస్యను రుద్రతాపంలోగాని, సమితిలోగాని వ్రస్తావించాలన్న ఆలోచనను పాకిస్తాన్ విరమించుకున్నది.

ఎన్నికల సంవత్సరంలో కాశ్మీర్ సమస్యను గురించి రిలీ చర్చించగలదని భావించడం పొరపాటు. కాశ్మీర్ ఇండియాలో అభిన్న భాగమని, ఆ విషయమై ఇక చర్చించడానికి అంగీకరించబోమన్న వాదంమంచి ఇండియా ఒక్కఅంగుళం మేరకూడా వెనుకంజ వేయరాదని వ్రతిపక్షాలు, కాంగ్రెసులో వామపక్షం గట్టి పట్టుదలతో వున్నాయి.

ఒక ప్రత్యేక రాజకీయ విలేకరి

అయితే, భారత ఉపఖండంలో తగాయిదాలకు మూలం కాశ్మీర్ సమస్య కాబట్టి, దాని విషయమై చర్చించి తీరాలని పాకిస్తాన్ పట్టుబడుతున్నది. అందువల్ల ఈ రెండు పక్షాలు ఇప్పటికి విరుగిపే వున్నాయి. ఈ సమస్యకు పరిష్కార మార్గం అవసరమనీ అనిపిస్తున్నది.

అబ్దుల్లా విడుదల సమస్య

షేక్ అబ్దుల్లాను వెంటనే విడుదల చేయాలని జయప్రకాశ్ నారాయణ్ చేసిన ప్రకటన ఢిల్లీలోని అధికారులను కలవర పెడుతున్నది. షేక్‌ను కలుసుకున్న తర్వాత కూడా శ్రీ జయప్రకాశ్ అతనిని విడుదల చేయాలని పట్టుబట్టడం బోధ్యంగా వున్నదని వీరు అంటున్నారు. ఈ చర్చలను బట్టి తెలుస్తున్నదేమంటే, అబ్దుల్లా తన ధోరణిని మార్చుకోవలేదని, కాశ్మీర్ పాకిస్తాన్‌కు చెందాలని అతడు చెప్పకపోయినా, అది ఇండియాలో భాగమని అంగీకరించడానికి అతడు సిద్ధంగాలేడని.

అబ్దుల్లాను విడుదల చేయడం వల్ల ఆజాద్ కాశ్మీర్‌లో వున్న శక్తులన్నీ బయటికి వచ్చి దెబ్బ తీయడానికి అవకాశం కలుగుతుందని కాశ్మీర్‌లో యథ సందర్శించే వారందరికీ సమాధానం చెప్పడం కష్టమవుతున్నది. 1964 లో షేక్ అబ్దుల్లా ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు ఈ శక్తులన్నీ అతని వెనుకనే వున్నాయి. అబ్దుల్లా ఆశయాన్ని సాధించడానికి ఈ శక్తులు ఏ పనైనా చేయగలవని అబ్దుల్లా అనుచరులు ప్రగల్భాలు పలుకుతున్నారు. ఆర్టికిల్స్‌లో చా-ఎన్-లై, అబ్దుల్లాకు జరిగిన రహస్య సమావేశంలో ఏమి జరిగిందో మనకు తెలియదు. అబ్దుల్లా ఎంతకైనా తగును!

విజయానికి, ఈ విలేకరి అబ్దుల్లాను అనేకసార్లు కలుసుకోవడం జరిగింది. కాని, ఆయన మనస్సులో ఏమివున్నదో తమ విలేకరికి అర్థంకాలేదు. "కాశ్మీర్ కాశ్మీరీలదే" అన్న ఆయన నినాదం ఆక్కడి ప్రజలను ఆకర్షించింది.

తాను అక్రమంగా తుండగీడులను కాశ్మీర్‌లో ప్రవేశపెడితే, అబ్దుల్లా అనుచరులందరు వారిని సమర్థించగలరని పాకిస్తాన్ ఆశించింది. కాని, దాని ఆశలు ఫలించలేదు. పాకిస్తాన్ తోడ్పాటుతో రేకెత్తించే ఏ కల్లోలమైనా తమకు ప్రమాదకరం కలిగించదని కాశ్మీర్‌లోని ప్రతిపక్షాలు గుర్తించి వుంటాయని ఒక అధికారి అన్నాడు.

షేక్ అబ్దుల్లా విడుదలయితే ఉద్యమం పడమగలదని ఈ మితవాద శక్తులు ఆశిస్తున్నాయి.

అహింసాత్మకమైన ఉద్యమాన్ని విడవాలని అబ్దుల్లా అనేకసార్లు అంటూవచ్చాడు. ఇందు నిమిత్తం కాశ్మీర్‌లో భారతీయ కారాగారాలను వింపి చేయగలరని ఆయన ఈ విలేకరితో ఒకసారి అన్నాడు. అయితే, కాశ్మీర్‌కు స్వాతంత్ర్యం కావాలా లేక, అది మరింత స్వయంపాలనాధికారంతో సంతృప్తిపడగలదా అనే విషయాన్ని ఆయన స్పష్టీకరించలేదు.

కాబట్టి, ఈ పరిస్థితులలో షేక్ అబ్దుల్లాను కాలియతి లేకుండా నిర్బంధించడాన్ని ఖండించే వారు కొందరు అభిప్రాయపడ్డారు. కాశ్మీర్‌లో కల్లోలాలు, ఆందోళనలు బయలుదేరితే అవి పాకిస్తాన్‌కే ప్రయోజనం. అప్పుడు పాకిస్తాన్ ఉద్రిక్తత మరింత అధికం చేయవచ్చు.

హల్లరు మిల్లులు కల్పిస్తున్న చిక్కులు

కేంద్ర ప్రభుత్వంవారు భారత దేశంలో వున్నారైసుమిల్లులను వరికీలించి అభివృద్ధికరమార్గాలు సూచించవలసిందిగా డాక్టర్ హెచ్. ఎ. బి. ప్యారియా అధ్యక్షతన ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు. ఆ సంఘం దేశం నలుమూలలా తిరిగి రైసుమిల్లులను చూచి హల్లరు మిల్లులవల్ల దిగుబడి తక్కువగా వస్తుందని కాబట్టి బియ్యంకూడా వడ్లగింజలతో వుంటాయి కాబట్టి ఆ హల్లరులను పూర్తిగా నిషేధించాలన్నారు. ఆలా సాధ్యంకాకపోతే వాటితోపాటుగా పెనరేటర్లు, విద్యుత్తు ఏర్పాటుచేసినా కొంతవరకు దిగుబడి పెరుగుతుందని సూచించారు.

ఏమైనా హల్లరు వడ్లను బియ్యంగా మార్చడానికి మొదటగా ప్రచారంలోకివచ్చిన పురాతన యంత్రపాదకం. అది ఇనప చిలెంబడు కత్తిమర్యను వడ్లను నలగవుతుండగా బియ్యం విరిగిపోయి మాడుగా మారడం ఎక్కువగా జరుగుతుంది. పైగా ఆ బియ్యంలో వడ్లగింజలు కూడా కలిసివుంటాయి. పాలిష్ ఎక్కువగా వుంటుంది కాబట్టి బియ్యం దిగుబడి ప్రస్తుతం అమలులోవున్న తిరగలి పెనరేటర్ మిల్లులోకంటె ఇస్తాత 7.8 కిలోల బియ్యం తక్కువగా వస్తుంది కూడా.

పోతే, క్రమంగా వ్యాపారం కొరకు ఏర్పడ్డ పెద్ద రైసుమిల్లులలో గ్రేడరు అనే సాధనం కూడా ఏర్పాటుచేసి తిరగలిలో కలిగిన బియ్యంలోని వడ్లగింజలను వేరు చేయడానికి జల్లెడలాగా వుపయోగించడానాగు, తిరగలి(పెల్లెట్)లోవల్లు హల్లరులో మాదిరిగా కాకుండా పిచ్చుకలు వారిపట్టు ముక్కు చిల్లని బియ్యాన్ని వేరు చేయడం జరుగుతుంది. అని శేషం మరిబియ్యం అన్నమాట. ఆ బియ్యాన్ని తిరిగి హల్లరులో పోసి పాలిష్ చేయడం జరుగుతుంది ఈ విధానం వల్ల కొంత మాత్ర కావడం తగ్గుతుంది. గత 20వ శతాబ్దం ప్రారంభం నుంచి ఈ విధానం అమలులో వుంది.

ఇప్పటిలో పైగ్రేడరు మిల్లులు వున్నా, పల్లెలలో మాత్రం కొన్ని పెట్టుబడితో పరిలోకుంది కాబట్టి హల్లరులతోనే చిన్న చిన్న మిల్లులు నడుపుతూ రైతువారీ ధాన్యం ఆడించడం జరుగుతూ వుంది.

కాని, గత 10, 15 సంవత్సరాల నుంచి మొదట కృష్ణాజిల్లాలోను, తర్వాత గుంటూరు, పశ్చిమ గోదావరి మొదలైన ఇతర జిల్లా ప్రాంతంలోను, ఇటీవల 5, 6 సంవత్సరాలనుంచి అన్ని జిల్లాలలో చివరకు మెట్ట ప్రాంతాలలో కూడా పెనరేటరు మిల్లులు హల్లరు మిల్లుల స్థానంలో, కొత్తగానాలెకొల్పరం జరిగింది. ఈ జర్మనీ పెనరేటరు తిరగలిలోని బియ్యాన్ని ఒక్క వడ్లగింజ లేకుండా వేరుచేస్తుంది. ఇవి చిన్న, పెద్ద సైజులలో కూడా మన దేశంలోనే తయారు చేసుకోవచ్చు. అందువల్ల ఈ రకం మిల్లులు పెద్ద పెద్ద గ్రామాలలో పెట్టి రైతువారీ వడ్లను ఆడించడం సాగించారు.

హల్లరు మిల్లురకంపె ఇస్తాత 7.8 కిలోల బియ్యం పెచ్చుగా దిగుబడి వస్తుంది కాబట్టి, ఈ మిల్లులు బాగా ప్రచారంలోకి వచ్చాయి. గవర్నమెంటువారు బియ్యం దిగుబడి పెంచడానికై హల్లర్లస్థానే తిరగలి మిల్లులకే సైతం పెన్షనులు యివ్వాలని గత రేవలింగారోజులనుంచి చెపుతూవున్నదానికి ప్రతిపలంగా ఈ దిగుబడి లాభంవల్ల దేశం నలుమూలలా ఈ పెనరేటరు, తిరగలి మిల్లులు సుమారు రెండు వేలదాకా పెరిగినవి. వీటికి మొత్తం 7 లేక 8 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టడం జరిగింది. ఇందులో ఒక్క రూపాయి కూడా గవర్నమెంటు వారి సహాయంగాని, ఏ ఇతర సహకారంగాని లేకుండా త్వరత్వరగా అభివృద్ధిచెందిన అపూర్వచరిత్ర! దీనివల్ల దేశంలో బియ్యం దిగుబడిలో అతి అల్పమన్నుల ఆదాయం జరగడం ఆటుంది, నిరుద్యోగ సమస్యకు కూడా పరిష్కారం కలిగింది; ఇది ప్రజలే ఏర్పాటు చేసుకొన్న స్వతంత్ర పరిశ్రమ.

పరిస్థితి ఇలా వుండగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరగలి మిల్లులో అదిన ప్రతి బియ్యానికి 21.1.66 న ఉత్తర్వు జారీచేసి అమలు జరుపుతూ వున్నది. రైతువారీ సొంతం వాడకం దాన్యను హల్లరు మిల్లులో ఆడించుకోవలసిందిగా ఆదేశించారు. ఆ హారం కొరకు వడ్ల దాన్యమే కూడా అక్కడ బియ్యాన్ని ఈ విధంగా నాశనం చేసుకోవడం ఏమి పనో అర్థం కావడంలేదు. ఈ రోజులలో ఇంతకంటే అర్థంకాని ఉత్తరవు మరొకటి వుండబోదు!

జిల్లాకాలంనుంచి కేంద్రం ఉపేక్షిస్తున్న బియ్యాన్ని నష్టంజేస్తున్న, పైన చెప్పిన కమిటీవారు కూడా పూర్తిగా విపరీతమని చెబుతూవున్న హల్లరు మిల్లులు మాటికి 80 మంది వున్న గ్రామవాసులకు బియ్యం ఆడించుకోవటానికి కేటాయించారంటే ఈ ప్రభుత్వ చర్యను ఏమనాలో, అర్థంకావడంలేదు. పోనీ, మొదట ఈ విషయాలన్నీ అర్థంకాక ఉత్తరువుచేసినా, అనేక మందివెళ్ళి వివరించి చెప్పినా విపరీతపోవడం మరీ విచిత్రంగా వుంది.

మరొక చిత్రమేమిటంటే పశ్చిమగోదావరి, కరీంనగర్ జిల్లాలలో ఎంతో అభివృద్ధిచేయగా అయా జిల్లా కలెక్టర్లు, రైతులు వగైరాలు సొంత వాడకానికి తిరగలి మిల్లులలో ఆడించుకోవచ్చునని, లేదా యివ్వవచ్చునని వివరం లేదని ఉత్తరువులు చేశారు. ఆ పరిస్థితుల విధానం నష్టదాయకం, అవరణ సాధ్యంగానిది ఉత్తరువు మిగతా జిల్లాలలో ఇంకా వుండడం అక్కడ కూడా అందోళన చేయమనా?

కాబట్టి వెంటనే పై వుత్తరువును సవరించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

—తుమ్మల గోపాలకృష్ణయ్య

వైద్యశాస్త్రరంగంలో అపూర్వమైనపురోగతి

చికిత్స అనేది లేని మూత్రావయవ వ్యాధులతో బాధపడేవారికి, దద్దుర్లుపోయినవారి మూత్రావయవాలను అమర్చడంలో ఎర్లాంజెన్ విశ్వవిద్యాలయానికి చెందిన వైద్యకేంద్రం కృతకృత్యురాలైంది. ఈ విధానాన్ని జయప్రదంగా కొనసాగించడంతోనే తగు సాధన సంపత్తి రూపొందించడానికి, అతి తీవ్రమైనది, అసహనమైన అయిన నెఫ్రైటిస్ వైద్యుడ్డ వ్యాధికి చికిత్సను కనుగొనడానికి జర్మన్ రివర్సు సొసైటీవారి ఆర్థిక సహకారంతో వట్టిమ జర్మనీలోని 17 విశ్వవిద్యాలయాలకు చెందిన వైద్యబృందాలు సమష్టి పరిశోధన కార్యక్రమాన్ని ప్రారంభించాయి.

చికిత్స అనేది లేని మూత్రావయవ వ్యాధులతో బాధపడేవారికి, ప్రమాదాలలో మరణించిన వారి మూత్రావయవాలను అమర్చడంద్వారా పునర్జన్మ కల్పించడంలో వట్టిమ జర్మనీలోని ఎర్లాంజెన్ విశ్వవిద్యాలయానికి చెందిన వైద్యబృందాలు కృతకృత్యులైనాయి.

ఈ విధానాన్ని అనుసరించడంలో ఇటీవల పరిణతి వారు ఎదుర్కొంటూ వచ్చిన పెద్ద సమస్య ఒకటి ఇటీవల పరిష్కారమైంది కూడా. దానమంచి (మరణించినవారి నుంచి) మూత్రావయవాన్ని తొలగించి అట్టి వదిలివారికి అమర్చేటప్పుడు, ఆ మూత్రావయవం తన విధిని నిర్వహిస్తూ, ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరం. అంటే పద్దిపోయిన వారిమంచి తొలగించిన మూత్రావయవంలోని జీవకణాలు ప్రాణవాయువు సరఫరా అయ్యేటట్టు చూడడంకోసం రక్తప్రసరణ అనేది ఆగకుండా నిరంతరంజరుగుతూ వుండాలి. హృదయ-శ్వాసావయవ యంత్రాన్ని రక్తంలో నింపి నడిచేయుడడంద్వారా శాస్త్రజ్ఞులు ఈ సమస్యకు పరిష్కారమార్గం కనుగొన్నారు. ఇక అవయవంలో జీవ ప్రక్రియ స్థాయి తక్కువలో వుంచేట్టు చూడడం అతిముఖ్యం. శీతలీకరణ విధానంద్వారా దీన్ని సాధించవచ్చుగాని, ఉష్ణోగ్రత ఒక స్థాయిలో ఏమాత్రం అటుఇటు, పడిపోకుండా వుండడం అత్యవసరం. అందుకని "పోలిపైర్" విధానాన్ని అనుసరించి, 110 ఉష్ణోగ్రతలో అవయవం పదిలంగా, తన జీవ విధిని నిర్వహిస్తూ వుండేట్టు చేయడంలో ఎర్లాంజెన్ శాస్త్రజ్ఞులు విజయాన్ని సాధించారు.

దద్దిపోయినవారి మూత్రావయవాలను తీవ్రమైన మూత్రావయవ వ్యాధులతో బాధపడే వారికి అమర్చడానికి కావలసిన ప్రత్యేక సాధనాలను రూపొందించడానికి మూత్రావయవాలకు చెందిన అపూర్వమైన, అతిక్లిష్టమైన "నెఫ్రిటిక్ సెంటర్" వారికి తగు చికిత్సా విధానాన్ని కనుగొనడానికి జర్మనీలోని 17 విశ్వవిద్యాలయాలకు చెందిన వైద్యకేంద్రాలు. జర్మన్ రిసర్చ్ సొసైటీవారి ఆర్థిక సహకారంతో సమష్టి పరిశోధన కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈ కార్యక్రమానికి నాందిగా వారు గత 80 ఏళ్ళుగా నెఫ్రిటిక్ సెంటర్‌లో బాధపడుతున్న రోగులవ్యాధి చరిత్రను పరిశీలించడం జరుగుతున్నది. వీరు సంక్రమించిన రోగ చరిత్రను సమగ్రంగా పరిశీలించి, పరిశీలించిన ప్రత్యేకంగా నిర్మించబడిన

"విగ్రహానికి టిక్కెట్టు"

ఉపవాసం

జాతీయపతాకం పట్ల మనం చూపుతున్న గౌరవప్రపత్తులు

మనం ప్రత్యేకంగా ఒక పతాకాన్ని నిర్ణయించుకొన్నాగాని దానిని గౌరవించడం లేదు. ముఖ్యంగా అధికారాలలో ఉన్నవారే ఈ విషయమై దాని నిర్లక్ష్య భావం వహించి పతాకాన్ని కిందపరచే విధానాలను అవలంబిస్తున్నారు.

ప్రజలు గౌరవించినంతగా ప్రభుత్వోద్యోగులు పతాకాన్ని రక్షించడం లేదు. పతాకాన్ని ఉపయోగించే కొన్ని విషయాలు ఇప్పటికే ఎన్నో పర్యాయాలు పత్రికలలో ప్రచురితమయాయి. ప్రతి కార్యాలయానికి వాటి విషయమై సర్క్యులర్లు కూడా వచ్చాయి.

ముఖ్యంగా ప్రతి సంవత్సరం జాతీయ పర్వదినాలైన జనవరి 26, ఆగస్టు 15 న ప్రతివారు తమ ఇష్టంవచ్చిన విధంగా జాతీయ పతాకాన్ని అవిష్కరిస్తున్నారు. అంతటితో తమ బాధ్యత తీరిపోయినదని భావించి, కొందరు అధికారులు తరువాత కొన్ని రోజులు, నెలల పర్యంతం తిరిగి ఆ పతాకం వైపు చూడరు. ఈ విధంగా అనేక ప్రభుత్వ సంస్థలు చేయడం పరిపాటి అయినది. జాతీయ పతాకం వర్షంలో తడుస్తూ, ఎండలో ఎండుతూ, మంచులో నానుతూ వుంటాయి. పతాకం రెట్టలు వేసాయి, చినిగిపోయి, రంగులు వాడిపోయి అనాథ పాలవలే పడనీసి ఉంటాయి.

ప్రభుత్వం వారు మరొకసారి తమ సర్క్యులర్లను ప్రతి కార్యాలయానికి ఎంపి పతాక గౌరవాన్ని కాపాడే చర్యలు తీసుకొని దేశ ప్రజలందరి అభిమానాన్ని పెంపొందించవలసినదిగా కోరుతున్నాను.

పాలెపు బిక్షాలు,
తీపాల, గుంటూరు జిల్లా.

• • •

రాజమండ్రిలో ఇన్‌ఫ్లూయెంజా కవర్ల కొరత

గత కొన్ని వెలుగా రాజమండ్రిలో పడిపైసల ఇన్‌ఫ్లూయెంజా కవర్లు దొరకడం లేదు. ఈ కవర్ల కొరత ఏర్పడినందువల్ల ప్రజలకు చాలా ఇబ్బందిగా వున్నది. అధికారులు ఇబ్బందిచేయ అదు 16 పైసల కవర్లను వాడలేదు. వేరే కంపెనీకాన్నా వది పైసల కవరు కవరులేకుండా పేపర్ స్టాప్ అంటించి ఉత్తరాలు వ్రాస్తే పోస్టల్ శాఖవారు పరేధ్యాన పరుచేస్తున్నారు. ఆ కవరును అంగీకరించడం లేదు. ది పైసల ఇన్‌ఫ్లూయెంజా కవరను ప్రజలకు అందుబాటులో వచ్చేటట్టుగా తయారు చేయవలసినదిగా తంతి, తపాలా శాఖవారిని అభ్యర్థిస్తున్నాను.

కుమారి బి. వి. లక్ష్మి,
కొవ్వూరు, రాజమండ్రి.

• • •

విశాఖలో బియ్యం సరఫరా

కొద్దిరోజులు మూడు నెలల నుంచి విశాఖపట్నంలో "బంగారు తీగెలు" బియ్యం సరఫరా చేస్తున్నందువల్ల ప్రజలకు అనారోగ్యం కలుగుతున్నది. శరీరం నొప్పులు, అజీర్ణం, గుండెదడలు, డిసెంట్రీ

ఎగుమతుల అభివృద్ధికి దోహదకరమైన చర్యలు

అధికోత్పత్తి, ప్రభుత్వ ఏజెన్సీల కృషికీలకస్థానం వహించగలదని బొంబాయి సదస్సులో వివరణ

బొంబాయి, సెప్టెంబర్ 16—

ఇండియా ఎగుమతులను అభివృద్ధిచేయడానికి, ఎగుమతికి కానలసిన మిగులును ఉత్పత్తిచేయడంలో ఉత్పత్తి కార్యక్రమాల పాత్రనుగురించి జరిగిన సదస్సులో ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు, బ్యాంకర్లు, ఆర్థికశాస్త్ర నిపుణులు, బొంబాయిలోవున్న కాన్సులర్ ప్రతినిధులు చర్చించారు.

రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సును మహారాష్ట్ర, బొంబాయి భారత ఉత్సవాల సంవత్సర సంఘాలు, ఇండియా విదేశ వాణిజ్య సంఘం ఏర్పాటు చేశాయి. ఈ సదస్సులో చేయబడిన తీర్మానాలపై అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీ వి. టి. దహేజియా తమ ప్రారంభోపన్యాసంలో దేశంలో ఎగుమతుల అభివృద్ధికి అవసరమైన వాతావరణం చేయవలసిన కార్యత ప్రభుత్వ ఏజెన్సీలమీద ఉన్నదని అన్నారు. విదేశాలలోవున్న కేంద్ర ప్రభుత్వ వాణిజ్య కార్యాలయాలు అవసరమైన సహకారాన్ని అందజేసి ఎగుమతి వ్యాపారాన్ని అభివృద్ధి ప్రోత్సహించాలని ఆయన అన్నారు. అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలలో పాల్గొనడానికి ఇండియా ఉత్పత్తిదారులకు, ఎగుమతిదారులకు సహాయపడాలని ఆయన అన్నారు.

ఎగుమతికి కావలసిన ఋణాలను తక్కువ వడ్డీకి ఇవ్వాలని రిజర్వు బ్యాంకును ఆయన విజ్ఞప్తి చేశారు. జపాను మొదలైన ఇతర దేశాలు ఎగుమతిదారులకు ఆర్థిక సంబంధమైన తదితరమైన సహాయం చేయడంద్వారా తమ ఎగుమతి వ్యాపారాన్ని అభివృద్ధి పరచుకున్నాయని ఆయన అన్నారు.

ఇండియా విదేశ వాణిజ్య సంస్థ అధ్యక్షులు శ్రీ ఎస్. పి. గాడ్గిల్ ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు.

శ్రీ గాడ్గిల్ తమ ప్రసంగంలో రూపాయి విలువ తగ్గింపు ఎగుమతి వ్యాపారంలో అవసరమైన సర్దుబాటు చెయ్యిందని అన్నారు.

భారత వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్. ఎల్. కిర్లోస్కర్ మాట్లాడుతూ ఎగుమతి అభివృద్ధికి ఉత్పత్తి అధికం చేయడం ప్రధానమైన విషయమన్నారు.

రొడీషియాపై కామన్వెల్తు ప్రకటన

ఆఫ్రో-ఆసియన్ వర్గాల హర్షం

లండన్, సెప్టెంబర్ 16— రొడీషియా సమస్యపై కామన్వెల్తు రాజ్యాలు విడుదల చేసిన ప్రకటన అమలు జరిగితే సమంజసం గానే వుండగలదన్న అభిప్రాయాన్ని ఆఫ్రో-ఆసియన్ వర్గాలు వ్యక్తంచేశాయి.

ఈ విషయమై కామన్వెల్తు రాజ్యాలు అనుసరించిన చర్యలు పరిశీలించడం ఈ సమస్యపట్ల బ్రిటన్ చిత్తశుద్ధితో వ్యవహరించడంపై ఆధారపడి వున్నదని ఈ వర్గాలవారు పేర్కొన్నట్లు పి. టి. ఐ. పేర్కొని ప్రాస్తున్నారు.

అయితే కామన్వెల్తు ప్రకటనలో పేర్కొన్న చర్యలు విస్తృతమైనవన్నా గైకొనడానికి బ్రిటన్ ప్రదానే విల్సన్‌కు ఏలుకలిగే విధంగా కొన్ని లోపాలు అప్పుడేవున్నవనవి, ముఖ్యంగా ఆర్థిక నిర్బంధాల విషయంలో ఈ లోటుపాట్లు కానవస్తున్నవని ఈ వర్గాలవారు అభిప్రాయ పడుతున్నారు.

ఈ కారణంగా నిర్బంధాలు ఎలా విధించాలన్న విషయాన్ని నిర్ణయించడంలో కామన్వెల్తు దేశాల మధ్య ఏకాభిప్రాయం అవసరమని ఒకవర్గం వారన్నారు.

అయితే బ్రిటన్ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల పరిస్థితుల దృష్ట్యాను ఇలా ఏకాభిప్రాయం సాధించడం కష్టమని తేలుతున్నది,

ఇది యిలావుండగా బ్రిటన్ ప్రధాని విల్సన్ తన కామన్వెల్త్ సహచరులు కొత్త హామీ ఇస్తూ సంయుక్త ప్రకటనలో పేర్కొన్న వత్తిడివల్ల ఆశించిన ఫలితాలు కనిపించకపోతే ఈ ఏడాది చివరి భాగంలోగాని, వచ్చే ఏడాది ఆరంభంలోగాని తాము తిరిగి కామన్వెల్తు ప్రధానుల సభ ఏర్పాటు చేయగలమన్నారు.

ఆస్ట్రేలియా ప్రధాని వ్యాఖ్య

రొడీషియా సమస్యపై కామన్వెల్తు ప్రకటనలో విభిన్నాభిప్రాయాలు వెల్లడి అయినా ఆసక్తి సంయుక్త ప్రకటన చేయడం సంతృప్తికరమని ఆస్ట్రేలియా ప్రధాని హెరాల్డ్ హోల్ట్ తెలిపారు.

నైఋతి ఆఫ్రికా

లండన్, సెప్టెంబర్ 16— నైఋతి ఆఫ్రికాపై దక్షిణాఫ్రికా ఆధిపత్యానికి అత్యధికసంఖ్యాకులు స్వస్తి చెప్పాలన్న అభిప్రాయాన్ని కామన్వెల్తు ప్రధానుల సభలో పాల్గొన్న 22మంది సభ్యులలో పెక్కుమంది వ్యక్తంచేశారు.

ఆ తర్వాత ఆ ప్రాంతానికి స్వాతంత్ర్యం లభించేవరకు దాని బాధ్యతను సమితి స్వీకరించాలని కామన్వెల్తు మహాసభ నిన్న తాత్కాలికంగా చేసిన ప్రకటన తెలిపింది.

పూర్వపు లీగ్ ఆఫ్ నేషన్సు సంస్థ తీర్పు ప్రకారం నైఋతి ఆఫ్రికా పరిపాలనను దక్షిణాఫ్రికా నిర్వహిస్తున్నది.

ఈ అభిప్రాయానికి స్వస్తి చెప్పాలని సభ విధానాల పర్యాలనకు ఏర్పాటైన సమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సంఘం ఏకాభిప్రాయం చేసింది.

దక్షిణాఫ్రికా కొత్త ప్రధానిగా జాన్ వోర్స్టర్ పదవీస్వీకారంచేసిన రెండు రోజులకే కామన్వెల్తు మహాసభ అయన ప్రభుత్వ కాలపరిమితి ఎత్తివేతను తీవ్రంగా ఖండించింది.

పోర్చుగల్ తన కిందనున్న ఆఫ్రికన్ ప్రాంతాలకు స్వయంపరిపాలనాధికారాన్ని త్రోసివుచ్చినందుకు జాతీ ఈ సభ అందోళన వెలిబుచ్చింది.

వియత్నాం సమస్య

వియత్నాం ప్రజలు బయటి ఒత్తిడిలేకుండా శాంతియుతంగా జీవించే పరిస్థితులు కల్పించడానికి 1954 జనవరి సంవత్సర సమావేశం ఏర్పాటుకై ప్రయత్నాలు అవసరమని కామన్వెల్తు ప్రధానుల సభ నిన్న రాత్రి తన ప్రకటనలో వివరించింది

వియత్నాంలో సంపూర్ణ విస్తరించబడడం వల్ల ఈ ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేయబడింది.

బొగార్య అల్వాస్తు పరీక్షల విరోధం ద్వారా అణ్వస్త్ర రహిత ప్రదేశం ఏర్పడడాన్ని పరిపూర్ణం తెయాలని కామన్వెల్తు ప్రధానులు పేర్కొన్నారు.

ఇటీవల రెండు పెద్ద రాజ్యాలు అణ్వస్త్ర పరీక్షలు జరపడాన్ని ఈ సభ ఖండించింది.

కాలిఫోర్నియా సుమారు పదిలక్షల మైళ్ళకు అనాక్రమణ వద్ద కొండ తరియలు విరిగి మీద పడగా మరణించిన జాతి సంఖ్య నలుగురికి పెరిగింది.

హరియానా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక

ఎ. ఐ. సి. సి సమావేశం తర్వాత తేదీ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16—హరియానా వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నికను చేసేది అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశం ముగిసిన తర్వాత నిర్ణయించగలదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ మొన్న తమను కలుసుకున్న హరియానా నాయకులకు చెప్పినట్టు తెలుస్తున్నది

హరియానా, వచ్చే ఎన్నికలలో లెజిస్లేచర్ పార్టీ నాయకులను నామినేట్ చేయడం గురించి అధిష్ఠానవర్గం చేసిన సూచనను శ్రీ కామరాజ్ శ్రోతలకు వివరించినట్టు తెలియవచ్చింది

హరియానా నాయకులు ఎన్నికలు శ్రీ భగవత్ దయాళ్‌ను వ్యతిరేకిస్తున్న శ్రీ బిరేంద్ర సింగ్ కూడా నిన్న శ్రీ కామరాజ్‌ను, తదితర కేంద్ర నాయకులను కలిశారు. (యు.ఎన్.ఐ)

కాంగ్రెసువారిలో అనైక్యత

ఆచార్య కృపలానీ విమర్శ

అహ్మదాబాద్, సెప్టెంబర్ 16— వచ్చే ఎన్నికలలో ఒరిస్సా, బెంగాల్, కేరళవంటి రాష్ట్రాలలో కాంగ్రెస్ మెజారిటీని సంపాదించలేకపోతే అందుకు కారణం కాంగ్రెసు నిద్రాణావస్థలో విడిపోకపోవడం వ్యక్తిగతవిద్వేషాలవల్ల కాంగ్రెసువాదులలో గల అనైక్యతే నని పార్లమెంటు సభ్యుడు ఆచార్య కృపలానీ నిన్న ఇక్కడ చెప్పారు.

ఒరిస్సా మంత్రుల రాజీనామాలను గురించి, వాటి ఉపసంహరణను గురించి అయన వ్యాఖ్యానిస్తూ రాజకీయ రంగంలో అనుభవంగల వారెవరూ ఇలా చేయలేదన్నారు.

వచ్చే ఎన్నికలలో తాము పోటీ చేసేది లేనిది యింకా నిర్ణయించుకోవలేదని కృపలానీ అన్నారు.

తమకు రాష్ట్రాలనుంచి పోటీ చేయమని సిందిగా అయనను గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హరియానాల కోరాయి.

వచ్చే నెలలో తాను పార్మోజా ప్రభుత్వం అహ్వానంపై అదేశాన్ని సందర్శించనున్నట్లు కృపలానీ తెలిపారు.

శాంతియుతంగా కాశ్మీర్ సమస్య పరిష్కారం

అవసరమని కామన్వెల్తు సభలో ఫాల్గొన్న పాకిస్తాన్ ప్రతినిధివర్గం సూచన

లండన్, సెప్టెంబర్ 16—

కాశ్మీర్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలని కామన్వెల్తు సభలో పాల్గొన్న పాకిస్తాన్ ప్రతినిధి వర్గం నిన్న రాత్రి పేర్కొన్నది.

కామన్వెల్తు సభ ముగిసిన తర్వాత పాకిస్తాన్ ప్రతినిధివర్గం ఒక ప్రకటనచేస్తూ ఇండియా, పాకిస్తాన్‌లు రెండింటికి సంబంధించిన సమస్యలను కామన్వెల్తు సభలో చర్చించడానికి ఇండియా అంగీకరించవలసిందిగా పాకిస్తాన్ ఇండియాను కోరినట్టు తెలిపింది.

మొత్తం పాక్-ఇండియా సంబంధాలను గురించి పాకిస్తాన్ సభలో ప్రస్తావనకు తెస్తూ ఈ ప్రకటన పేర్కొన్నదని రూటర్ తెలిపింది.

ఈ ఉభయ దేశాల మధ్య సంబంధాలను గురించి, కాశ్మీర్‌తోసహా ఈ రెండు దేశాల మధ్యగల విభేదాలన్నీ శాంతియుతంగా పరిష్కారం కావలసిన అవసరాన్ని గురించి పాక్ ప్రతినిధివర్గం కామన్వెల్తు సభ్యులకు వివరించి చెప్పినట్టు కూడా ప్రకటనలో వున్నది.

ఇండియా, పాకిస్తాన్ వివాదాలను గురించి కామన్వెల్తు ప్రకటనలో ప్రస్తావించడానికి ఇండియా ప్రాతిపదికం తెలియజేసింది.

నూరి అయిదు ప్రత్యేక తపాలా బిళ్ళలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 ఈసంవత్సరం గడిచేసరికి మరి అయిదు ప్రత్యేక తపాలా బిళ్ళలను విడుదల చేయాలని తంతి, తపాలా శాఖ నిర్ణయించింది.

నవంబరు 11వ తేదీన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మారకార్థం ఒక తపాలాబిళ్ళ స్వామి రామతీర్థ గౌరవార్థం పేరొక తపాలా బిళ్ళ విడుదల చేయబడతాయి.

నవంబరు 14 వ తేదీన బాలల దినోత్సవం సందర్భంగా ఒక ప్రత్యేక తపాలా బిళ్ళ విడుదల చేయబడుతుంది.

అక్టోబర్ రెండు తపాలా బిళ్ళలు అలహాబాదు హైకోర్టు శత జయంత్యుత్సవాల సందర్భంగాను, అంతర్జాతీయ కుటుంబ మహా సభ సందర్భంగాను విడుదల కొన్ని తన తేదీన విడుదల చేయబడతాయి.

ఉత్తర వియత్నాం సరిహద్దులో అమెరికా మెరైన్ దళం దాడి

సైగాన్, సెప్టెంబర్ 16—

అమెరికన్ మెరైన్ దళాలు నిన్న ఉత్తర వియత్నాం సరిహద్దుకు అవతల దూరంలో దాడి జరిపినట్టు ఇక్కడకు అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

ఉత్తర వియత్నాం సరిహద్దుకు ఇరవై గజాలదూరంలో వున్న ప్రాంతంపై అమెరికన్ మెరైన్ దళాలు ఇంతకుముందెన్నడు దాడి చేయలేదు. ఈ ప్రాంతం విస్తీర్ణ మండలానికి మూడుమైళ్ళలో మాత్రమే వున్నది. వియత్నాంగ్ స్థావరాలను విధ్వంసం చేయడం ఈ దాడి లక్ష్యం.

విమానాలు, నౌకల సహాయంతో దాదాపు వెయ్యిమంది మెరైన్ సైనికులు దాడిచేశారని, అదిలో వారినెవరు ప్రతిఘటించలేదని అమెరికన్ సైనిక ప్రతినిధి చెప్పారు.

ఉత్తర వియత్నాంలో జరిగిన విమాన యుద్ధంలో కమ్యూనిస్టు మిగ్-17 సైనికులు అమెరికన్ జెట్ విమానాలతో తలపడినవని, కాని వాటిని కూల్చివేయడానికి అవి ప్రయత్నించలేదని అయన తెలిపారు.

అమెరికన్ విమానాలు హనోయ్ నగరానికి పశ్చిమగల ఒక పంటపై బాంబులు జారవిడిచాయని అయన అన్నారు.

భూమి మీదనుంచి నడిపే ఉత్తర వియత్నాం రాకెట్‌దళం మొన్న మరి రెండు అమెరికా విమానాలను కూల్చివేసింది.

మధ్య వియత్నాం కోస్తాలోని డిన్‌హన్‌వద్ద విడుత్కాంగ్ గెరిల్లాలు మోర్టార్లతో గ్రనేడ్లతో ఏదేహేను నిమిషాలపాటు అగ్నివర్షం కురిపించగా అమెరికన్, దక్షిణ వియత్నాం దళాలకు విశేషనష్టం కలిగింది.

ఉత్తర వియత్నామ్‌లో తిరిగి స్కూల్స్ ప్రారంభం

హనోయ్, సెప్టెంబర్ 16— ఉత్తర వియత్నాంలో తిరిగి పాఠశాలలు ప్రారంభించారు. హనోయ్, హైఫాంగ్, ఇతర రాష్ట్ర రాజధాని నగరాలలో మాత్రం పాఠశాలలు తిరిగి తెరవలేదు.

ఈ నగరాలలోని విద్యార్థులను వల్లె ప్రాంతాలకు పంపారు. వారికి అక్కడి అదనపుదారుగా ఏర్పాటుచేసిన పాకలలో తరగతులను ఏర్పాటు చేశారు.

'ఉత్తరవియత్నాంపై అమెరికా దాడులు'

స్వస్తి చెప్పాలని కామన్వెల్తు సభలో శ్రీ స్వర్ణసింగ్ స్పష్టీకరణ

లండన్, సెప్టెంబరు 16— ఉత్తర వియత్నాంపై బాంబుదాడిని అమెరికా చేపడుతూ కలిపివేసే ఈ సమస్యకు సంబంధంగల దేశాలు చర్చలకు అంగీకరించేటట్టుచేసే అవకాశమున్నదని ఇండియా విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నిన్న ఇక్కడ చెప్పారు.

కామన్వెల్తు మహాసభలో అంతర్జాతీయ పరిస్థితిపై అయన ప్రసంగిస్తూ అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ అధ్యక్షత గల దేశంగా ఇండియా ఈ సమస్యపై ఉత్తర వియత్నాంతో సహా అన్ని దేశాలతోను చర్చలు జరిపినదని, అక్కడ శాంతి నెలకొంపేసరికి ఆ ప్రాంతమంతా ఆందోళన తలిగిస్తునే వుండగలదని అన్నారు.

వియత్నాంలో శాంతి సాధనకు జాతీయ ఏకత్వ తేడాలు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ప్రతిపాదనలను గురించి స్వర్ణసింగ్ ప్రస్తావిస్తూ ఈ ప్రతిపాదనలే ఉత్తమ పరిష్కార మార్గాలుగా తాను పేర్కొనడం లేదని, ఇందుకు సంబంధించిన అంశాలకు అమోద యోగ్యం కాగలమరే ప్రతిపాదనలనైనా తాము బలపరచగలమని అన్నారు.

వైనాను గురించి అయన ప్రస్తావిస్తూ ఇండియా నేడు తన సరిహద్దులలో తీవ్ర ప్రమాద పరిస్థితులను ఎదుర్కొంటున్నదని, అయినా తన ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకొనే కృషిలో ఎన్నడు ప్రమత్తంగా వుండకూడదని అన్నారు.

వైనా ఒక్కరోజులో తన విధానాలను మార్చుకొనగలదన్న భ్రమ ఇండియాకు లేదని, అయినా అ వైఖరిని మార్చడానికి ఇండియా తన కృషిని కొనసాగించాలన్నదే తమ విశ్వాసమని స్వర్ణసింగ్ అన్నారు.

ఈ దృష్టితోనే సమితిలో చైనాకు ప్రాతినిధ్యం యివ్వాలని ఇండియా ఇప్పటికీ కోరుతున్నదన్నారు.

ఇండోనేషియా, మలేషియాల మధ్య వివాదం నడుస్తున్నదని అయన వెల్లడించారు

నిరాయుధీకరణ అవసరతను గురించి, ప్రపంచ ఆర్థిక పరిస్థితి గురించి కూడా అయన ప్రసంగించారు.

డిపార్టుమెంట్ స్టోర్సు ద్వారా వినియోగదారులకు ఎండిజీ సరుకులకు ఉత్పత్తి దారులు మంచి ధర కాతం విక్రయపడ్డ వస్తువులను కొనుగోలు చేసే విషయాన్ని గురించి మైసూరు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలుగుకూడు వార్త.

దక్షిణాఫ్రికాలో వర్ణకలహాలు

ప్రధానిగా వోర్స్టర్ నియామకం దృష్ట్యా పెరగవచ్చునట

న్యూయార్క్, సెప్టెంబర్ 16—దక్షిణాఫ్రికా ప్రధానిగా వోర్స్టర్ నియామకం దృష్ట్యా అక్కడ వర్ణకలహాలు చెలరేగగలవని జనరల్ అసెంబ్లీలో ఆఫ్రికా వ్యవహారాల ప్రత్యేకవర్గం అధ్యక్షుడు మొన్న ఇక్కడ చెప్పారు.

తమ కమిటీ వచ్చేవారంలో జనరల్ అసెంబ్లీకి సమర్పించనున్న నివేదికలో దక్షిణాఫ్రికా పరిస్థితిని స్పష్టంగా పేర్కొనగలమని ఆ కమిటీ అధ్యక్షుడు మాచాడో మరోన్(గినీ) చెప్పారు.

దక్షిణాఫ్రికాలో శాంతియుత పరిష్కారాన్ని కనుగొనడం అసాధ్యమని అయన చెప్పారు. దక్షిణాఫ్రికాలో దౌష్ట్య చర్యలు పెద్దఎత్తున జరుగుతున్నవని అయన అన్నారు.

ఆధునిక పద్ధతులలో అధికాహారోత్పత్తి

రైతులకు ప్రధాని ఇందిరాగాంధి ఉద్బోధ

అలహాబాద్, సెప్టెంబర్ 15—

ఆధునిక వ్యవసాయ పద్ధతులలో అహార రంగంలో అధికోత్పత్తిని పాదించడం ద్వారా దారిద్ర్యనిర్మూలన కృషి జయప్రదం కావడానికి తోడ్పడాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రైతులకు ఉద్బోధించారు.

నిన్న యిక్కడకు 14 మైళ్ళ దూరంలో వున్న అప్రాలో జరిగిన బహిరంగ సభలో అమె ప్రసంగిస్తూ రైతులు ఆధునిక వ్యవసాయ పరికరాలను, మేలిరకం విత్తనాలను వినియోగించి కృషిచేస్తే వారు గ్రామీణ భారత దేశపు స్వరూపాన్నే మార్చివేయగలరన్నారు.

గ్రామ ప్రాంతాలలో మంచి పారిశుధ్యాలను నాశించడానికై కుటీర, గ్రామీణ పరిశ్రమలను విరివిగా నెలకొల్పడం అవసరమని అమె చెబుతూ ఇందుకు ప్రభుత్వం అన్ని విధాల కృషి చేయగలదని, అయితే ప్రజల సహకార సద్భావాలు లేకపోతే ఏ కృషీ విజయవంతం కాజాలదని గుర్తించుకొనవలసి అన్నారు.

తమకు పరాయివి పాడుదల పౌరుల్యాలు లేవన్న రైతుల పిర్యాదులను గురించి ప్రధాని స్పందిస్తూగత ఏడాది దేశమంతటా అనావృష్టి సంభవించినదని, కొన్నిచోట్ల త్రాగడానికి కూడా నీరు లభించలేదని అన్నారు.

బ్రిటీషువారి పరిపాలనా కాలంలో దేశంలోని కొన్ని ప్రాంతాలలో ప్రతి రెండేళ్ళకు క్షామం ఏర్పడి అకలిబాధలకు కొందరు మరణించేవారని, కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్కవ్యక్తి అయినా అకలివల్ల మరణించలేదని అన్నారు.

అయితే రైతులకు కొంతగా నీటి పారుదల సౌకర్యాలకొన్ని కల్పించవలసివస్తే అకాలవాన్ని అమె వ్యక్తం చేశారు.

స్వతంత్ర పార్టీ ఎన్నికల విధానం

శ్రీ మసానీ వివరణ

బొంబాయి, సెప్టెంబర్ 16— స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసానీ నిన్న కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికపై వ్యాఖ్యానిస్తూ, పాత పొరపాట్లు మరి కాంగ్రెసు ఎట్టి గుణపాఠాన్ని నేర్చుకొనలేకపోవడం విచారమైనట్టు తెలియజేశారు.

తమ వినతక మైన ధోరణాలను వ్యాపకులకు, వర్తకులకు వివరించడానికి కాంగ్రెసు సంతరించినట్టు అర్థమౌతున్నదని అయన అన్నారు.

స్వతంత్రపార్టీ ఎన్నికల ఎత్తుగడల గురించి వివరిస్తూ, తమ పార్టీ రెండు ప్రధాన లక్ష్యాలతో జనరల్ ఎన్నికలలో పాల్గొనగలదు, లోకసభలో తగినన్ని స్థానాలు సంపాదించడం మొదటిది, ఒకటి, రెండు రాష్ట్రాలలో ప్రభుత్వాన్ని హస్తగతంచేసి కొనడం రెండవదని శ్రీ మసానీ తెలిపారు

వోటర్లు దేశవర్తమానం గుర్తించి, వైతన్యంతో వ్యవహరించగలిగిన పక్షంలో ఈ రెండు లక్ష్యాలను సాధించగలమని విశ్వసిస్తున్నట్టు అయన చెప్పారు.

జనరల్ కుమారమంగళం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16— భారత సైనిక ప్రధానాధికారి జనరల్ పి. పి. కుమారమంగళం నేడు ఇక్కడి మంచి అయిదారేళ్ళ మాస్కో వెళ్ళారు. అయిన సోవియట్ యూనియన్‌లో రెండువారాల పాటు పర్యటిస్తారు

నిర్ణీతమైన చోటుకు అనతిదూరంలో దిగిన జెమినీ-11 రోదసీనౌక

—అమెరికా ప్రయోగం ఘనవిజయం

కేప్‌కెనెడీ, సెప్టెంబర్ 16—

జెమినీ - 11 అంతరిక్ష నౌకలో విశ్వాంతరాళంలోనికి అరుదెంచి తమతోపాటు భూప్రదక్షిణం చేస్తున్న ఎజీనా రాకెట్‌తో సమాగమం వంటి పెక్కు అద్భుత కార్యాల నొనర్చిన పిదప తమ మూడు రోజుల యాత్రను విజయవంతంగా ముగించుకొని అమెరికన్ గగన విజేతలైన కాన్రాడ్, రిచర్డ్ గార్డన్ నిన్న సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు.

వారు పూర్తిగా ఆరోగ్యవంతులై వున్నారని ఇక్కడ డాక్టర్లు ప్రకటించారు.

తమ రోదసీనౌకను పసిఫిక్ సముద్రంలో అనుకున్న ప్రకారం దింపి, హెలికాప్టర్ వాహకనౌక "గ్వామ్" పైకి క్షేమంగా కేరుకున్నారు. కాన్రాడ్, రిచర్డ్‌గార్డన్‌లు పునఃసమాగమాన్ని చూచి, ఆనందభరితులైన నౌకాధికారులు, ఇతర ఉద్యోగులు వారికి స్వాగతం చెప్పారు.

జెమినీ 11- నౌక లెక్కమీద దీనికి దక్షిణంగా భారత కాలమానం ప్రకారం నిన్న రాత్రి 7.29 గంటలకు సముద్రంలో దిగింది అది తన కోసం వేచిచూస్తున్న నౌకలకు ఒకటిన్నర మైళ్ళ దూరంలో తిరిగి భూమిని చేరగలిగింది, ఇలా అనుకున్న చోటుకు అవతలదూరంలో రోదసీనౌక కిందకు దిగడం వ్యక్తిత్వే భూమిమీదకు రావడానికి ఏర్పాటైన యంత్రాంగం సామర్థ్యానికి తార్కాణమని భావిస్తున్నారు.

కాన్రాడ్‌కు గర్వం పెరిగింది, అతడు ఉత్సాహంగా వున్నాడు.

అతడు "గ్వామ్" నౌకమీద విలేకరులతో మాట్లాడుతూ, తమ యాత్ర అత్యుత్తమమైనదని చెప్పాడు.

అతను ఇంకా ఇలా అన్నాడు.

"మేము ఈ విమానవాహక నౌకమంచి చూస్తే చిరవరిచితమైన ఈ ప్రపంచం రమణీయంగా కనిపిస్తున్నది. కాని నేను కొన్ని విశేషాలు తెలియజేయగలను మేము 850మైళ్ళ ఎత్తుకు అరుదెంచి, ఈప్రపంచాన్ని వీక్షించినప్పుడు మాకు ఇదెంతో మనోజ్ఞంగా కానవచ్చింది".

జెమినీ-11 రోదసీ నౌక కిందకుదిగడంలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది. ఇంతకు ముందు ప్రయోగించిన జెమినీ-9 నౌకకంటె ఈ కొత్త నౌక మరింత విజయవంతంగా యాత్రను సాగించగలిగింది. జెమినీ-9 నౌక నిర్ణీతమైన ప్రదేశానికి మూడున్నర మైళ్ళ దూరంలో తిరిగి భూమిని చేరగలిగింది

తలవని తలంపుగా రోదసిలో విన్యాసం

జెమినీ-11 యాత్రికులు కాన్రాడ్, రిచర్డ్ గార్డన్ నిన్న భువికి తిరిగి రావడానికి పన్నెండుగంటల ముందు రోదసిలో తలవని తలంపుగా అద్భుత విన్యాసమొనర్చారు.

ఈ నౌక మూడు రోజుల యాత్ర ఇంకా కొన్ని గంటలలోనే పూర్తిగా ముగుస్తుందనగా దానిలో ఇంకా చాల ఇంధనం మిగిలివున్నట్టు బందరిస్తుంది.

కంట్రోలర్లు నిర్ణయించారు. దానిలో "ప్లయిట్" అను విన్యాసాన్ని పాగించడానికి సరిపోవునంత ఇంధనం వున్నదని ప్రకటించారు.

తాము అంతకు పూర్వం సమాగమం జరిపిన ఎజీనా రాకెట్ కంటె తక్కువ ఎత్తున వుండి, 25 మైళ్ళ ముందు ప్రయాణం చేస్తున్నప్పుడు పైలట్ కాన్రాడ్ తమ నౌకను ఎజీనా రాకెట్ పైపుకు మరల్చి, దానితో తిరిగి బందరించాడు.

మొన్న క్రిస్మస్ పర్వదినానికి ఎజీనా రాకెట్ చుట్టూ తిరిగించిన గొడుగు వలె అడుగుల దూరంలోనే విటారుగా లేని వుండడాన్ని చూచి తాను సంతోషనైనానని కాన్రాడ్ తెలియజేశాడు.

కాన్రాడ్ తన నౌకలోని ఇంధనాన్ని చాల పొదుపుగా వాడి, పరమాద్భుత కార్యాలను నిర్వహించి, తన యాత్రను విజయవంతంగా పూర్తిచేయగలిగాడు.

సోవియెట్ ఉపగ్రహాన్ని సందర్శించిన యాత్రికులు

జెమినీ-11 యాత్రికులు మొన్న తమకు 279 మైళ్ళ దూరంలో రోదసిలో తేలియాడుతున్న ఒక వస్తువును చూచారు. అది సోవియెట్ ఉపగ్రహమని భావిస్తున్నారు. ఈ ఉపగ్రహాన్ని రష్యా కిందటి జూలై అరవ తేదీన ప్రయోగించింది.

అమృతసర్ వద్ద కాల్వలో మగ్గుడు సైనికుని దుర్మరణం

అమృతసర్, సెప్టెంబర్ 16—అమృతసర్ జిల్లాలోని లహోరిమల్ గ్రామం సమీపాన అధిక వర్షాలవల్ల పొంగి ప్రవహిస్తున్న హతిమారా ముడుగు కాల్వలో మగ్గుడు సైనికుడు మునిగిపోయి దుర్మరణం చెందినట్టు తెలియవచ్చింది.

వారి లోతైన దేహాలు కాల్వకు దిగువన ఒక మైలు దూరంలో దొరికాయి. వారికి నిన్న సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి.

పోలీసులు చేసిన ప్రకటన ప్రకారం మృతులు వీరు: రైఫిల్‌మన్ రంజిత్ సింగ్, లాన్స్ నాయక్ విశ్వంబర్‌దత్, రైఫిల్‌మన్ జగ్‌దీప్ సింగ్.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 38

Applications are invited for undermentioned posts. Age as on 1 1 66 must be within the prescribed age limits but is relaxable for Government seryants except where otherwise specified Upper age limit relaxable upto 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1 1 64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1 6 63 and 1 11 64 respectively Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years, Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No 186, New Delhi Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms indicating thereon name of post for which forms are required Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan who migrated on or after 1 1 64 Separate application with separate fee required for each post Candidates abroad may apply on plain paper If forms are not available and deposit fee with local Indian Embassy If required, candidates must appear for personal interview Closing date for receipt of application with crossed Indian Postal Order for Rs 8 (Rs 2 for Scheduled Castes and Scheduled Tribes), 17th October 1966 (31st October 1966 for applicants from abroad). Treasury receipts not acceptable.

Posts at S Nos 1 and 3 temporary but likely to be made permanent Post at S. No 2 permanent but appointment on temporary basis One post at S No 4 permanent and two temporary Post at S No 5 temporary but likely to continue indefinitely.

One post each at S. No 4 reserved for Scheduled Castes and Scheduled Tribes candidates respectively Post at S No 3 reserved for Scheduled Castes failing that for Scheduled Tribes candidates If no such suitable candidates are available these posts are to be treated as unreserved.

1 SIX ELECTRIC INSPECTORS OF MINES, OFFICE OF THE CHIEF INSPECTOR OF MINES, MINISTRY OF LABOUR, EMPLOYMENT & REHABILITATION. Pay Rs 900—40—1100—50—1400 Age 40 years and below, Qualifications essential (i) Degree in Electrical Engineering or equivalent from a recognised university or institution (ii) At least eight years' practical experience in Electrical Engineering of which about four years should have been in responsible position in an industrial or mining installation or in a Mechanical or Electrical Engineering Workshop or in the generation, transmission or distribution of electricity

2. ONE PLANT BIOCHEMIST, BOTANICAL SURVEY OF INDIA, MINISTRY OF EDUCATION. Pay Rs 400—40—800—50—950 Age 35 years and below Qualifications essential (i) At least second class M Sc degree in Biochemistry with Botany at B.Sc. stage (ii) About three years' research experience in metabolism of plants as evidenced by published papers

3. ONE ASSISTANT AGRO STOLOGIST, DEPARTMENT OF AGRICULTURE, GOVERNMENT OF HIMACHAL PRADESH. Pay Rs 250—25—550/25—750 Age 35 years and below Qualifications essential (i) M Sc degree in Botany or Agricultural Botany or Agriculture with specialisation in Plant Breeding and Genetics or Associateship of I A R I in Plant Breeding and Genetics or equivalent (ii) Research experience in Plant Breeding and Genetics or Plant Introduction with reference to Legume

4. THREE POSTS (INCLUDING TWO LIKELY TO ARISE) OF JUNIOR EXAMINERS, OFFICE OF THE CONTROLLER

కచ్ వివాదంపై జినీవాలో విచారణ

ఇండియావాదాన్ని వివరిస్తూ అటార్నీ జనరల్ శ్రీ దఫ్తారీ ప్రసంగం ప్రారంభం

జినీవా, సెప్టెంబర్ 16—

రాణ్ అఫ్ కచ్ ప్రాంతం విషయంలో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్యగల వివాదాన్ని విచారణ జరుపుతున్న ట్రిబ్యునల్ ముందు ఇండియా అటార్నీ జనరల్ శ్రీ సి. కె. దఫ్తారీ నిన్న తమ దేశపు వాదాన్ని వివరించడం ప్రారంభించారు.

ఈ ట్రిబ్యునల్ తొలి సమావేశం ఏడు మాసాంక్రితం జరిగింది. అప్పుడు ఉభయ దేశాలు తమతమ వాదాన్ని వివరించే పత్రాలను అందజేశాయి.

నిన్నటి విచారణ రహస్యంగా జరిగింది. విచారణాంశాలేవీ వెల్లడికాలేదు.

అయితే ఇండియా తన వాదాన్ని పూర్తిగా వివరించడానికి కొన్ని వారాలు పట్టగలదని ట్రిబ్యునల్‌కు విన్నవించగా వున్న వర్గాల వారు తెలిపారు.

ఆ తర్వాత పాకిస్తాన్ తన వాదాన్ని వినిపిస్తుంది. రెండు పక్షాలు కూడా ఒక పక్షానికి మరొక పక్షం సమాధానం చెప్పవచ్చు. ఆ తర్వాత ట్రిబ్యునల్ తన నిర్ణయాన్ని ప్రకటిస్తుంది. ఈ నిర్ణయం ఎంతకాలంలో ప్రకటించగలరో యిప్పుడే చెప్పడం సాధ్యం కావని ట్రిబ్యునల్ వర్గాలవారన్నారు.

ట్రిబ్యునల్‌కు స్వీడన్‌కు చెందిన గవర్నర్ లార్డర్ గ్రిన్ అనే న్యాయమూర్తి అధ్యక్షుడు. మిగిలిన పక్షాలలో యుగోస్లావియాకు చెందిన ఫిల్పబెల్జర్‌ను ఇండియా, ఇరాన్‌కు చెందిన నసరుల్లా ఎంటేజామ్‌ను పాకిస్తాన్ నామినేట్ చేశాయి.

రాణ్ అఫ్ కచ్ వివాదం ఏప్రిల్‌లో ఉభయదేశాల మధ్య సంఘర్షణకు దారి తీసింది.

1965 వ సంవత్సరంలో యుద్ధ విరమణ ఒప్పందంపై సంతకాలు చేసిన తర్వాత ఈ వివాదాన్ని మధ్యవర్తి తీర్పుకు విడిచిపెట్టాలని ఉభయదేశాలు అంగీకరించాయి.

మహారాష్ట్రలో కాంగ్రెసు టిక్కెట్లకు 1,525 దరఖాస్తులు

బొంబాయి, సెప్టెంబర్ 15—మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి అసెంబ్లీ, పార్లమెంటు సీట్లకు 1,525 దరఖాస్తులు అందినవి.

పార్లమెంటు సీట్లకు 200 నామినేషన్‌లు అసెంబ్లీకి 1,325 దరఖాస్తులు తప్పనిసరి వచ్చే సాధారణ ఎన్నికలలో 41 పార్లమెంటు సీట్లకు, 242 అసెంబ్లీ స్థానాలకు బొంబాయి నగరం మినహా పోటీచేయాలని ప్రదేశ్ కాంగ్రెసు సంకల్పించింది.

రాష్ట్రమంత్రులు, ఉపమంత్రులంతా దరఖాస్తులు పంపారు.

ఆంధ్రప్రదేశ్ బంద్‌కు సన్నాహాలు

వచ్చే అక్టోబర్ ఆఖరు వారంలో నిర్వహణ

హైదరాబాద్, సెప్టెంబర్ 15—వచ్చే అక్టోబర్ ఆఖరు వారంలో "ఆంధ్రప్రదేశ్ బంద్"ను నిర్వహించాలని నేడు ఇక్కడ సమావేశమైన కొన్ని రాజకీయపార్టీ ప్రతినిధులు నిర్ణయం గైకొన్నారు.

ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, సంయుక్త సోషలిస్టుపార్టీ, మజ్లిస్ ఇత్తిహాదిన్ ముస్లిమీన్, దినట్లికన్‌పార్టీ, కమ్యూనిస్టు యూనిటీ ఫ్రంట్, ఎ.ఐ.టి.యు.సి. హింద్ మజ్దూర్ సభ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ప్రతినిధులు నేటి సమావేశంలో పాల్గొన్నారు. శ్రీనివాసలాల్ గోపాల కృష్ణయ్యకూడా పాల్గొన్నారు.

ఎస్. ఎస్. పి. నాయకులు శ్రీ ఇంద్రసేనాల పిట్టిని కన్వీనర్‌గా ఎన్నుకొన్నారు. తుది కార్యక్రమం రూపొందించడానికి ఈ నెల 26 వ తేదీన మరొక సమావేశం ఏర్పాటుచేశారు.

ధరల పెరుగుదల, అనంతపురం, నల్లగొండ జిల్లాలలో క్షామపరిస్థితి, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానం మున్నగు సమస్యలపై ప్రభుత్వం దృష్టి మళ్ళించడానికి ఈ బంద్ కార్యక్రమం తలపెట్టారు

మద్రాసు-విశాఖ రైలుమార్గం

నాల్గవ ప్రణాళికలో విద్యుదీకరణ

మద్రాసు, సెప్టెంబర్ 16—విశాఖపట్నం మద్రాసు రైలుమార్గం విద్యుదీకరణ పని కాన్ని నాల్గవ ప్రణాళికలో చేర్చాము.

ఈ విషయాన్ని నేడిక్కడ రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ కృపాల్‌సింగ్ వెల్లడించాడు.

ప్రాధాన్యక్రమం అనుసరించి విద్యుదీకరణను అమలుజరప వంకల్పించినట్లు ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ అన్నాడు.

స్టీమ్ ఇంజన్‌ల ఉత్పత్తిని నాల్గవ ప్రణాళిక ముగిసే నాటికి విరమించవలసినట్లు ఆయన తెలిపాడు.

మీటర్‌గేజ్‌లోకూడా డీసెల్ ఇంజన్‌లను ప్రవేశపెట్టే ప్రతిపాదన వున్నట్లు ఆయన వివరించాడు.

వర్గీకృత ప్రకటన

అమ్మకపు పెండరు

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి 74 కిలోల అక్కర్ల నిమ్యంతో మాకు అలిచిన ఏడువేల బాలీ బస్తాలు (ఒక్కసారి మాత్రమే ఉపయోగించినవి) అమ్మకమునకు సిద్ధంగా వున్నవి.

24-9-1966 శేషీ సాయంత్రం అయిదు గంటలలోగా ఈ క్రింద సంతకం చేసిన వారికి సీల్డు పెండర్లు సంబంధించిన కోరదమైనవి పెండరుకు సంబంధించిన ఇతర వివరములు కూడా వారిద్వారానే తెలుసుకోవచ్చును.

విజయవాడ, ఎ. కామేశ్వరరావు,
15-9-66. అసిస్టెంట్ ఇన్‌చార్జి,
ది విజయవాడ కోవరేటివ్
సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్,
విజయవాడ.

మయోధ్యవర్గానికి శ్రీ ఎల్. లక్ష్మణదాసు సమర్థన

పి. సి. సి. కార్యదర్శి విస్పష్ట ప్రకటన

విశాఖపట్నం, సెప్టెంబర్ 16— ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎల్. లక్ష్మణదాసు తాను సయోధ్యవర్గాన్ని బలపరుస్తున్నట్లు నేడు ప్రకటించారు.

శ్రీ దాసు ఒక పత్రికా ప్రకటనలో ఇలా తెలియజేశారు :

"కాంగ్రెసుపార్టీ శ్రేయస్సు దృష్ట్యా, నాకున్న జనరల్ ఎన్నికల దృష్ట్యా రాజీ వాంధ్రపరియమని ఇటీవల కేంద్ర మంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి చేసిన ప్రకటనను నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. అయితే, రాజీ సాధ్యంకాని పక్షంలో నేను సయోధ్యవర్గాన్ని మనఃపూర్వకంగా సమర్థిస్తాను."

మిహిర్ సేన్‌కు పదివేల బహుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 —మిహిర్ సేన్‌కు కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ నేడు పదివేల రూపాయల బహుమతిని మంజూరు చేశారు.

ఇంతకుపూర్వం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అయిదు వేల రూపాయలను బహుకరించారు.

పొరుగు రాజ్యాలతో స్నేహసంబంధాలు

ఇండియా అభిమతమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పునరుద్ఘాటన

నెహ్రూ విదేశాంగ విధానంలో ఎట్టి మార్పు లేదని అలహాబాద్ సభలో స్పష్టీకరణ

అలహాబాద్, సెప్టెంబర్ 15—

అన్ని దేశాలతోను ముఖ్యంగా "పొరుగు దేశాలతో" స్నేహ సంబంధాలను అభివృద్ధి పరచుకొనాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు పేర్కొన్నారు.

"నీవి అర్థం మనపై ఏ దేశమైనా దాడి ఎత్తి, ప్రతిఘటించడానికి సన్నాహాలను చేసుకొనవలసిన కాదు" అని ఆమె స్పష్టపరచారు.

శ్రీమతి ఇందిరాగాంధి నేడు సాయంత్రం ఇక్కడొక బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ఇండియా తన పొరుగు దేశాలతో స్నేహసంబంధాలను పెంపొందించుకొనడానికి ఎప్పుడూ కృషిచేస్తూనున్నదని, అయితే ఎవరైనా ఈప్రాతిపదికపైయోచించ నిరాకరించిన పక్షంలో "దురాక్రమణను ప్రతిఘటించడానికి మనం సర్వసిద్ధంగా వుండాలి. దేశాన్ని రక్షించుకొనాలి" అని అన్నారు.

తదనంతరం ఇండో-పాక్ సంఘర్షణ సందర్భంలో ఇండియాలో అపూర్వ సమైక్యత ప్రదర్శితమైనదని ఆమె అన్నారు.

దేశ స్వాతంత్ర్యానికి తరిగి ఎప్పుడైనా ముప్పు వాటిల్లినప్పుడు ప్రజలు ఏకోన్ముఖులై నిలబడి సంరక్షించుకొనగలరనే విశ్వాసం తన కున్నదని ఆమె అన్నారు.

ఇండియా విదేశాంగ విధానాన్ని ఆమె సమర్థించారు. అది సక్రమమైన విధానంగా ఆమె అభివర్ణించారు.

నెహ్రూ రూపొందించిన విధానంనుంచి తాను పెడత్రోవకు పోదుతున్నట్లు కొందరు అంటున్నారని, ఇది పూర్తిగా పొరపాటులని ఆమె స్పష్టపరచారు.

తాను అదే విధానాన్ని అనుసరిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

దేశ ప్రయోజనాలదృష్ట్యా ఏర్పడిన అవిధానాలలో మార్పులు అవసరమని భావించినపక్షంలో అట్టి మార్పుచేయడం జరగగలదని ఆమె అన్నారు.

ఇప్పుడు అట్టి అవసరంలేదని, అందుచేత ప్రస్తుత విధానాలు సరియైనవని ఆమె భావిస్తున్నారు.

పాలీనా 50 వేల బస్సుల నిర్మాణం

నాల్గవ ప్రణాళిక లక్ష్యంపై శ్రీ సంజీవయ్య వివరణ

మద్రాసు, సెప్టెంబర్ 15— రైలెక్కులు లేకుండా పరిశ్రమలు స్థాపించే పథకాలు ఎక్స్‌ప్రెస్ పరిశ్రమలు కూడా పరిశీలించేవి ప్రతిపాదన వున్నట్లు కేంద్రమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ తెలిపారు.

ఇప్పటికి 13 పరిశ్రమలకు ఈ పద్ధతి పాయం వర్తిస్తుంది.

కొత్త ప్రతిపాదన త్వరలో కేంద్ర మంత్రి వర్గం పరిశీలనకు రాగలదని ఆయన అన్నారు.

ఉదార పద్ధతిపై దిగుమతి విధానాన్ని పరిలించడం దృష్ట్యా పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి హెచ్చుగలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

అధిక ప్రాధాన్యంగల పరిశ్రమలుగా 59 వస్తువులను ప్రకటించడం జరిగినదని, వాటికి అవసరమైన దిగుమతి పరతులు పూర్తిగా విదేశాలనుంచి పొందవచ్చునని ఆయన అన్నారు.

ఆటోమొబైల్ పరిశ్రమ భవిష్యత్‌ను గురించి ఆయన ప్రస్తావించి నాలుగవ ప్రణాళికలో పాలీనా 50 వేల ప్రయాణీకుల బస్సులను ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుతం పాలీనా 25 వేల బస్సులు మాత్రం ఉత్పత్తి చేయడం జరుగుతున్నదని

బొంబాయి సీట్లకు 150 దరఖాస్తులు

బొంబాయి, సెప్టెంబర్ 15—బొంబాయి నగరంలో 28 అసెంబ్లీ, అయిదు పార్లమెంట్ సీట్లకు 150 దరఖాస్తులు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసుకు నేడు అందినవి.

వీటిలో అసెంబ్లీ సీట్లకు 135, పార్లమెంటు సీట్లకు 15 దరఖాస్తులు వున్నాయి.

శ్రీ వి. కె. కృష్ణమేనన్ దరఖాస్తు తమ కమిటీ వద్దనే వున్నదని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నారు.

శ్రీ మేనన్ అఖిలభారత స్థాయిగల నాయకులని, ఆయన మరొక ప్రాంతం నుంచి ఎన్నికకు నిలబడవచ్చునని, ఈ విషయంలో ఆయన వద్దనుంచి జవాబుకు ఎదురు చూస్తున్నామని అన్నారు.

శ్రీ ఎస్ కె పాటిల్ శ్రీ శాంతిలాల్ షాకు పార్లమెంటు సీట్లకు దరఖాస్తు పంపారు.

కాశ్మీర్ సమస్యపై లండన్‌లో చర్చలు

లండన్, సెప్టెంబర్ 15—ఇండియా విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో మరియు పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శి అజీజ్ అహ్మద్ కాశ్మీర్, తదితర సమస్యలపై సంప్రతింపులకు ఆహ్వానించారు.

లోకసభకు శ్రీ మీనన్ పోటీ

ఉత్తర బొంబాయి నియోజక వర్గంలో నిలబడాలని నిర్ణయం

కాలికట్, సెప్టెంబర్ 16— బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కోరినట్లుగా తాను ఉత్తర బొంబాయి నియోజక వర్గాన్ని విడనాడబోవడం లేదని కేంద్ర మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె కృష్ణమేనన్ నేడిక్కడ స్పష్టపరచారు.

"నాకు అక్కడ సీటువున్నది. చాలాకాలం ఆ నియోజక వర్గానికి నేను ప్రాతినిధ్యం వహించాను ఈసారికూడ అసీటుకే నేను దరఖాస్తు పంపాను" అని ఆయన అన్నారు.

ఈ సీటు కావాలని పట్టిడి చేయవలదని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తనను కోరినదని, స్థానికంగా వున్నవారికి అవకాశం యివ్వాలని సూచించినదని "నేను ఈ సూచనను అమోదించలేదు" అని ఆయన అన్నారు.

ఈ పర్యాయం కాంగ్రెసు టికెట్లు కావలసిన వారంతా దరఖాస్తులు పెట్టుకోవాలని కోరడం జరిగినదని, అనిధానం ప్రకారం తాను దరఖాస్తు పంపానని, ఈ విషయం తేలడానికి కొంతకాలం పడుతుందని ఆయన అన్నారు.

బి.సి.సి.సి. తీర్మానం మంచి చెడ్డలను గురించి వ్యాఖ్యానించడానికిఆయన నిరాకరించారు.

కేరళనుంచి పోటీచేయవలసినదిగా వచ్చిన ఆహ్వానాన్ని అంగీకరిస్తారా అని ప్రశ్నించగా, అనేక రాష్ట్రాలనుంచి తనకు ఆహ్వానాలు వచ్చాయని అన్నారు.

"ప్రజల ఆదరాభిమానాలకు నా ధన్యవాదాలు. ప్రజలకు నాపైవున్న అభిమానానికి ఇది నిదర్శనం. ఈ సమస్యఇప్పుడు ఉత్పన్నం కాదు. నేను ప్రస్తుతం ప్రాదేశికవిధానం వహిస్తున్న సీటుకే దరఖాస్తు పంపాను" అని శ్రీమేనన్ అన్నారు.

సురక్షితంగా దివినుంచి భువికి రాక

శేవకెనెడీ, సెప్టెంబర్ 15—అమెరికన్ రోదసీ యాత్రికులు సీనర్ కూపర్, రిచర్డ్ గార్డన్‌లు నేడు పసిఫిక్ మహాసముద్రంలో సురక్షితంగా దిగారు.

మూడు రోజులపాటు విజయవంతంగా రోదసీయాత్రచేసి, బెర్ముడాకు మైలున్నర దూరంలో దివినుంచి భువికి దిగారు.

వర్తమాన దేశాలకు విదేశ ఆర్థిక సహాయం

రాజకీయ షరతులు లేకుండా వుండాలని కామన్‌వెల్తు సభలో స్వర్ణసింగ్ వివరణ

లండన్, సెప్టెంబర్ 15—

వర్తమాన దేశాలకు చేయబడుతున్న విదేశీ సహాయం రాజకీయ సంబంధమైన వత్తిడితో కూడుకున్నదిగా ఉండకూడదని ఇండియా విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నేడిక్కడ అన్నారు.

కామన్‌వెల్తు ప్రధాన మంత్రుల సమావేశం ప్రపంచ ఆర్థిక పరిస్థితిని చర్చించిన సందర్భంలో ప్రసంగిస్తూ విదేశ సహాయ కార్యక్రమంలోకి అనేక బాహ్య విషయాలను ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన అన్నారు.

ఇండియా ప్రతినిధి ఒకరు తరువాత మాట్లాడుతూ విదేశాంగమంత్రి నేడిచ్చిన ప్రసంగంలో "బాహ్య విషయాలు" అనే మాట వరిగా వివరించబడలేదని ఈ మాట ద్వారా రాజకీయ వత్తిడిని సూచించడం ఆయన లక్ష్యమని అన్నారు.

వర్తమాన దేశాలలో 1950లో సాధించిన ఆర్థికాభివృద్ధి ఇప్పుడు లేదని ఇండియా విదేశాంగ మంత్రి అన్నట్లు తెలుస్తున్నది.

వర్తమానదేశాలు తమకు అందే విదేశ సహాయాన్ని లాభసాటిగా వినియోగించగల స్థితికి చేరుకోగానే ఈ సహాయ కార్యక్రమం అస్తవ్యస్తంగా తయారైందని ఆయన అన్నారు.

ఆర్థ్యాయుధాలను తయారుచేయాలనే అభిప్రాయం ఇండియాకు ఎంతమాత్రం లేదని ఆయన అన్నారు.

బ్రిటన్, కామన్‌వెల్తు దేశాలకలిసి ఆఫ్రికాఖండంలో పోర్చుగీసు వలసత్వాన్ని దక్షిణాఫ్రికాలోని జాతివివక్ష విధానాన్ని అంతం చేయాలని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

రెడ్‌గార్డ్స్ చర్యలకు స్వస్తి

టోక్యో, సెప్టెంబర్, 5— నేడు పీకింగ్‌లో జరిగిన రెడ్‌గార్డ్స్ సభలో పది లక్షలమంది పాల్గొన్నట్లు ఇక్కడకు వచ్చిన వార్తలద్వారా తెలుస్తున్నది.

ఇంత బ్రహ్మాండమైన రెడ్‌గార్డ్స్ సభ మున్నెన్నడూ జరగలేదట.

ఈ సభకు మావో, రక్షణ మంత్రి లిన్ పియావో, ఇతర అగ్రనాయకులు హాజరయ్యారు.

మహాసభ అనంతరం రెడ్‌గార్డ్స్ తమ కార్యకలాపాలను విరమించడం చేశారు.

రెడ్‌గార్డ్స్ తిరిగి తమ వ్యవస్థలలకు తరలి వెళ్ళిపోతున్నారు. అధికోత్పత్తి కృషిలో సహాయపడడం ఏకీకరణలో తమ అనుభవాల దృష్ట్యా పార్టీ విధానం ప్రకారం పనిచేయడం వారి కర్తవ్యం.

90 రిట్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ

వృత్తికళాశాల సీట్లపై

హైదరాబాద్, సెప్టెంబర్ 15 — వృత్తి కళాశాలలో కొన్నిసీట్లు వెనుకబడిన తరగతులవారికి రిజర్వుచేస్తూ ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వును పవాల్‌చేస్తూ దాఖలు చేసిన 90 రిట్‌పిటిషన్లపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి విచారణను నేడు ప్రారంభించింది.

ప్రభుత్వం ఉత్తర్వు పర్యవసానంగా మెడికల్ కాలేజీలలో సీట్లు దొరకని పెక్కుమంది విద్యార్థులు ఈ రిట్‌పిటిషన్లు దాఖలు చేశారు.

డివిజన్ బెంచిలో ప్రధాన న్యాయమూర్తి, మరొక న్యాయమూర్తి వున్నారు.

(యు. ఎన్. ఐ.)

విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం

నివారణ చర్యల పరిశీలనకు ఉన్నతస్థాయి పోలీసు అధికారుల సంఘం నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15—

విద్యార్థులలో రోజురోజుకు క్రమశిక్షణారాహిత్యం పెచ్చుపెరిగిపోవడానికి దోహదం చేస్తున్న పరిస్థితిని దర్యాప్తు చేయడానికి కేంద్ర నేరపరిశోధనశాఖ అధికారులతోను, రాష్ట్రాల పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌తోను కమిటీని నియమించినట్లు తెలుస్తున్నది.

ఈ కమిటీకి కేంద్ర నేరపరిశోధనా శాఖ డైరెక్టర్ శ్రీ డి. పి. కోహ్లి అధ్యక్షులు.

విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం సమస్యాపరిష్కారానికి ఈ కమిటీ సూచనలు చేయగలదు.

ఇంతకుపూర్వం కేంద్ర నేరపరిశోధనా శాఖ విద్యార్థుల క్రమశిక్షణా రాహిత్యం గురించి పరిశీలనలు జరిపినది. ఆ పరిశీలనల ప్రాతిపదికపై ఇప్పుడు దర్యాప్తు కొనసాగిస్తారు.

విద్యార్థులలో చీటికి మాటికి రెచ్చిపోయే మనస్తత్వం క్రమశిక్షణారాహిత్యానికిదోహదకరంగా పరిణమిస్తున్నట్లు లోగడ పరిశీలనలో వెల్లడయినది.

ఈ పరిస్థితిని మార్చడానికి విద్యావిధానంలో మార్పు అవసరమని సూచించారు.

పాఠశాల అధ్యాపకులుకూడా ఇందుకు దోహదం చేస్తున్నాయి.

విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం హింసాయుతరూపం దాల్చకుండా నివారించే చర్యలమగురించి యోచించవలసి వున్నది.

యాస్‌బెస్టాస్ రేకులు చవకగా సరఫరా

డాక్టర్ కె. ఎల్. రావు విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబర్ 15 — యాస్‌బెస్టాస్ రేకులు తయారుచేసే విజయవాడ పౌరులకు చవకగా అందచేయాలని కేంద్ర పీటిపారుదల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఇక్కడ అన్నారు.

యాస్‌బెస్టాస్ సిమెంట్ కాంక్రీట్ ప్రాజక్టు రెండవ విభాగానికి నేటి సాయంకాలం కేంద్ర మంత్రి ప్రారంభోత్సవం చేశారు. వరద మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎస్ ఎం. ఎ. ఖుద్దూస్ అధ్యక్షత వహించారు.

శ్రీ ఉప్పలపాటి సత్యనారాయణరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

శ్రీ కాకాదాత్యుల స్వాగతం చెప్పారు.

శ్రీ టి. ఎల్. నరసింహమూర్తి కర్మ స్వాగతవచనాలు సమర్పించారు. తదుపరి వినతి పత్రం సమర్పిస్తూ, వ్యాపారాన్ని కొనసాగించడానికి ఇనుము, సిమెంటు తగినంతగా లభ్యం కావడం లేదని అన్నారు.

డాక్టర్ కె. ఎల్. రావు మాట్లాడుతూ, నాగార్జునసాగర్ నిర్మాణానికి రోజూ మెయ్యి టన్నుల సిమెంట్ వినియోగిస్తారని ఆయన పేర్కొన్నారు. విజయవాడ మున్సిపాలిటీ డ్రైనేజి పథకానికి కావలసిన సిమెంటు పైపులు తయారు చేసేపద్ధతిలో తాము కంపెనీ అవసరాలతో సహకరించగలమని అన్నారు.

విజయవాడలో మరల అయిదు అడుగులలో అగ్నిప్రమాదాలు ప్రారంభమవుతాయని, ఈరోజుగా జాతీయాలు పాకలన్నీ తీసివేసి సిమెంటురేకులు వేసుకొనడం మంచిదని అన్నారు.

సిమెంటు ప్రొడక్టు కంపెనీవారు చవక ధరకు సిమెంటురేకులు పౌరులకుఅందచేయాలని కోరారు.

రాజమండ్రిలో పోలీసుల అమానుష ప్రవర్తన

కోటగుమ్మం సంఘటనపట్ల ప్రజల విభ్రాంతి

తక్షణం చర్యలు గైకొనాలని ముఖ్యమంత్రికి స్థానిక శాసనసభ్యుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి, సెప్టెంబర్ 16—

ఇక్కడ కోటగుమ్మంవద్ద మొన్న రాత్రి స్థానిక పోలీసులు, ప్రత్యేక నేర పరిశోధకదళం, హైదరాబాద్ యూనిట్‌కు చెందిన ఉద్యోగులు కలసి పెక్కుమంది ప్రజలను విచక్షణారహితంగా కొట్టడంతో భయంకరమైన పరిస్థితి ఏర్పడింది.

ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు శ్రీ పోతుల వీరభద్రరావు ముఖ్యమంత్రికి, హోం మంత్రికి, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు ఒక టెలిగ్రాం యిస్తూ ఈ నెల 14 వ తేదీన రాజమండ్రి కోటగుమ్మం వద్ద పోలీసులు ప్రవర్తించిన తీరు భయంకరంగా వున్నదని, తక్షణం తగు చర్యలు గైకొనాలని కోరారు.

ఇలాగే పట్టణకాంగ్రెసు సంఘం, పట్టణ యువజన కాంగ్రెసు సంఘం, జిల్లా యువజన కాంగ్రెసు సంఘంకూడా టెలిగ్రాములు పంపాయి.

హైదరాబాద్ యూనిట్‌కు చెందిన ఒక పోలీసు మఫ్టీలో కిళ్ళీకొనడం ఒకకిళ్ళీకొట్టు వద్దకు వెళ్ళాడట. ఆ కిళ్ళీ వేసుకొని అతడు ఆ దుకాణ దారుని దిందిందాడని, దిందిందూర్వకంగా మాట్లాడవద్దని ఆ దుకాణదారుడు చెప్పడంతో అతనిని ఆ పోలీసు కొట్టాడని తెలుస్తున్నది.

అప్పుడు కొందరు ప్రజలు తోక్కం చేసి వున్నారని, వారి పందరను హైదరాబాద్ యూనిట్‌కు చెందిన పోలీసులు బెల్టులతోను, బూట్లతోను కొట్టి కోడ్డుపై ఈ ద్వారా తెలియపర్చింది,

ఒక వ్యక్తిని కారు హాండిల్‌తో నెత్తిపై కొట్టగా అతని తలనుంచి రక్తం స్రవించింది. తీరుగా అక్కడ పెద్దసంఖ్య నేరింది.

ఆ ప్రజలందరను హైదరాబాద్ యూనిట్ పోలీసులు, స్థానిక పోలీసులు కూడా విచక్షణా రహితంగా కొట్టారని తెలుస్తున్నది.

పోలీసులు ప్రజలను కొట్టిన తర్వాత తలనుంచి రక్తం స్రవించిన వ్యక్తిని, కిళ్ళీ కొట్టు యజమానిని, మరికొందరిని పోలీసు వ్యాన్‌లో ఎక్కించుకొని పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళారు.

తలపై గాయంతగిలిన వ్యక్తిని అసుపత్రిలో చేర్చారనితెలియవచ్చింది.

ప్రధాని ఇందిర గోరక్‌పూర్ రాక

గోరక్‌పూర్, సెప్టెంబర్ 16 — ప్రధాని ఇందిరా గాంధి విమానంలో నేటి ఉదయం ఇక్కడకు వచ్చి ఇక్కడ నుంచి మహారాజ్‌గంజ్ వెళ్ళారు.

మహారాజ్‌గంజ్‌లో ఆమె జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ రిగ్రెకాలేజీకి ప్రారంభోత్సవం చేస్తారు.

గోరక్‌పూర్ విమానాశ్రయంలో ఆమెకు ఘన స్వాగత మివ్వబడింది.

ఆమెకోపాటు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి కూడా వున్నారు.

ప్రధాని రావడానికి కొంచెం ముందుగా వల్లకొండాల ప్రదర్శనకు సంకల్పించిన 12 మంది సమాజవాది యువకుల పక్షులను పోలీసులు అరెస్టు చేశారు.

ప్రధాని అధ్యక్షతన జాతీయ ఆహార మండలి

రాష్ట్రాల మధ్య ధాన్యం రవాణాపై కేంద్రం అజమాయిషీకి ఆహార సంఘం సిఫారసు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16—

జాతీయ ఆహార బడ్జెట్టును రూపొందించి, అమలు జరపడానికి ప్రధాని అధ్యక్షతన ఒక జాతీయ ఆహార మండలిని నెలకొల్పాలని ఆహార ధాన్యాల విధానసంఘం సిఫారసు చేసింది.

ఆహార పదార్థాల నిర్వహణకు సంబంధించి ప్రతి రాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని, రాష్ట్రాల మధ్య జరిగే ఆహార ధాన్యాల రవాణాపై కేంద్ర ప్రభుత్వ నియంత్రణ వుండాలని కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ నెలకొల్పిన ఆహార ధాన్యాల ఈసంఘం నేడు సూచించింది.

అయిదుసంవత్సరాలు ప్రతి సంవత్సరాలు ప్రాతిపదికగా తీసుకొని తక్షణం ఒక ఆహార ప్రణాళికను రూపొందించాలని ఈ కమిటీ సూచించింది. ఆహారకొరతకు సంబంధించిన అన్ని లోటుపాట్లను పరిశీలించడానికి ఈ సమయం పరిపోతుందని ఈ కమిటీ అభిప్రాయపడింది.

వచ్చే మూడు నాలుగు సంవత్సరాలలో 40 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను నిల్వ చేయవలసిన తక్షణావసరాన్ని గురించి, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమాల వివరాలు విస్తరించవలసిన అవసరాన్ని గురించికూడ ఈ సంఘం సూచించింది.

శ్రీ వి. వెంకటప్పయ్య ఈ కమిటీకి చైర్మన్‌గా వున్నారు, ఇంతకు పూర్వం ఆయన రిజర్వుబ్యాంకుడిప్యూటీగవర్నర్‌గాను స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా చైర్మన్‌గాను వున్నారు. ఈ నివేదికను నిన్నటి రాత్రి సమర్పించడం జరిగింది.

ఆహార విధానానికి సంబంధించిన ధాన్యం సేకరణ, సంపిటీ, రవాణా, ధరలు మొదలైన విషయాలను పరిశీలించడానికి మార్పిలో ఈ సంఘాన్ని నియమించారు.

ఈ సంఘం చేసిన సిఫారసులను ఆమోదిస్తే దానిని విడివిడిగా పరిశీలించాలని, అన్నిటిని కలిపి సమగ్రమైన ఒక విధానంగా పరిశీలించాలని అభివేదికలో స్పష్టం చేయబడింది.

కామన్‌వెల్త్ ప్రధానుల సభ సమాప్తి

లండన్, సెప్టెంబర్ 15 —పది రోజులపాటు జరిగిన తరువాత నేడు కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం ముగిసినది.

ఆసియాలో చౌకధరల గ్రంథప్రచురణ

ఒక బృహత్పథకాన్ని చేపట్టాలని యునెస్కోకు ఇండియా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15— ఆసియాలో ఒక అంతర్జాతీయసంస్థను నెలకొల్పి ఉన్నత విద్యాభ్యాసానికి తోడ్పడేందుకు తరచ్చాంధెన్స్ కోర్సులను, తక్కువ ధరలకు పుస్తకాలను సంపిణీచేసే ఒక బృహత్పథకాన్ని చేపట్టవలసిందిగా యునెస్కోకు ఇండియా విజ్ఞప్తిచేసింది.

అక్టోబర్ 25 నుంచి నవంబర్ 30 వరకు పాటిస్‌లో జరుగనున్న యునెస్కో 14వ సమావేశంలో చేర్చవలసిన ఇండియా చేసిన 19 తీర్మానాలలో ఇది ఒకటి.

ఈ గ్రంథప్రచురణ కార్యక్రమంలో అన్ని రకాల పుస్తకాలు వుంటాయి. అర్హతగల జాతీయ సంస్థలచే ఈ పుస్తకాలను వ్రాయించి, వాటిని తక్కువ ధరకు ప్రచురించాలని ఈ ప్రతిపాదనలో చెప్పబడింది.

గ్రంథప్రచురణకు, సంపిణీకి సంబంధించి ఒక ప్రాంతీయ కేంద్రం వుండాలని సూచించబడింది.

గ్రంథ ప్రదర్శనలు, వైజ్ఞానిక, గ్రంథ ప్రోత్సాహక వారోత్సవాలు జరపడం ద్వారా అసియావాసులలో గ్రంథపఠనాసక్తిని పెంచవలసిందిగా ఇండియా సూచించింది.

తృతీ

వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులకువసతిసౌకర్యాలు

కల్పనకు రు. 13 లక్షలు మరజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, సెప్టెంబర్16— ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలరు శ్రీ ఓ. పుల్లారెడ్డి మొన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ 250 మంది విద్యార్థులకు వసతి సౌకర్యాలను కల్పించుటకుగాను రు. 13 లక్షలు విశ్వవిద్యాలయం మంజూరుచేసినట్లు వెల్లడించారు.

పోస్టు గ్రాజుయేట్ కోర్సు చదివే విద్యార్థుల సౌకర్యార్థం ఎం. ఎస్. సి. తరగతులలోని సీట్లను 90 నుండి 100 వెంబడిపట్టు, అగ్రికల్చర్, వెటరినరీ కాలేజీలు కలిపి పని చేయడానికి వీలుగా విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపరచేటట్లు కూడా ఆయన తెలియచేశారు.

పరిశోధన వర్ధనులకు అనుగుణ్యంగా పుండడానికి 48 పరిశోధన కేంద్రాలను ఈ విశ్వవిద్యాలయం చేపడుతుందని, తిరుపతిలోని వ్యవసాయ కళాశాల రు. 20 లక్షల వ్యయంతో గిడ్డంగులను నిర్మించినదని, వ్యవసాయ కళాశాల దగ్గరగా మూడు లక్షల రూపాయల వ్యయంతో రిజర్వాయరు విద్యార్థులకు అనుమతి లభించినదని శ్రీ పుల్లారెడ్డి పేర్కొన్నారు.

"మావర్ బజార్"కు ప్రత్యేక మేనేజిమెంట్

విశాఖలో ప్రజా సంస్థ అభ్యర్థన

విశాఖపట్టణం, సెప్టెంబరు 16— అఖిల భారత నివారణ సంఘం ఇటీవల కాంగ్రెస్ కార్యాలయంలో అగ్రేయ రైస్వే మెన్స్ కాంగ్రెస్ వారి తరఫున డివిజన్ సెక్రటరీ శ్రీ గవరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశం శ్రీ మహంకాళి వెంకటేశ్వర్లు సభను ప్రారంభించారు. సంఘ సేవకులు శ్రీ సూరిశెట్టి అన్నారావునాయుడు మాట్లాడుతూ, వర్తకులు, హోటళ్ళ యాజమాన్యం అధిక ధరల నివారణ సంఘం అనుమతి లేకుండా ధరలను హెచ్చించరాదని సమావేశంలో తీర్మానించారు.

విశాఖపట్టణంలో కొంతకాలం నుండి "మావర్ బజార్" మేనేజిమెంటును స్థానిక సెంట్రల్ కోపరేటివ్ స్టోర్స్ మేనేజిమెంటు కార్యక్షేత్రమునకు అప్పగించడమైనది. దానికి వ్యతిరేకంగా ప్రజలు తీసుకొన్నారు. "అని అన్నారు. రిక్షాలన్నీ తొక్కే కార్మికులు "రిక్షాకు పెద్దగా బేరాలుండడం లేదు. పాతరేటు ప్రకారం మాత్రమే రు. 1.25 రు. 1.50 చొప్పున అద్దె ఇస్తామనిన్నూ. అంతకు ఎక్కువ అయితే రిక్షాకు తొక్కడం మానుకుంటా మన్నారు ఇక్కడ పైసా కూడ ఎక్కువ ఇచ్చుకోలేము" అన్నారు.

యజమానులు రాశిగా అడ్డె రు. 1.75 ఇవ్వమన్నారట. దానికి కూడా కార్మికులు వ్యతిరేకించడంతో సమస్య క్లిష్టంగా తయారయినది. వెంటనే ప్రభుత్వం అధికారులు కలుగచేసుకుని పట్టణ ప్రజలకు సౌకర్యం కలుగచేయడం ఎంతేని అవసరమని పలువురు ప్రముఖులు అనిపిస్తున్నారు.

బోడపాటివారి పాఠశాలలో పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం

అంబాజీపేట, సెప్టెంబరు 16—పాత గన్నవరం పంచాయతీకి చెందిన బోడపాటి వారిపాలెంలో సుమారు రు 12 వేల ఖర్చుతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల మానవ భవనానికి సమితి అధ్యక్షులు శ్రీ బోళ్ళ వెంకట సత్యనారాయణమూర్తి 11 వ తేదీ ఉదయం ప్రారంభోత్సవం చేశారు. పంచాయతీ సర్పంచ్ శ్రీ కంగంశెట్టి కృష్ణారావు, స్థానిక ప్రముఖులు శ్రీ మానేపల్లి వెంకట్రావు, శ్రీ కొడ్లి రామస్వామి స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు పుట్టేటి బుద్ధ సమితి మాజీ ప్రెసిడెంటు శ్రీ డి. వి. రామారావు అధ్యక్షత వహించారు. శ్రీ గన్నవరపు వెంకట శివనాగభాస్కరరావు పరిచయ ప్రసంగం చేశారు. శ్రీ ఎ. వి. కె. బోమయాజులు, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ కందుకూరి సూర్యనారాయణ, చీఫ్ ఎడిటర్ శ్రీ మంతెన వెంకటసూర్య సుబ్బరాజు స్కూల్స్ ఇన్స్పెక్టరు శ్రీ బత్తుల నారాయణమూర్తి సభలో ప్రసంగించారు. శ్రీ గన్నవరపు వెంకటరామ భాస్కరరావు వందన సమర్పణం చేశారు.

శ్రీ రామలింగరాజుకు సన్మానం

అంబాజీపేట, సెప్టెంబరు 18— స్థానిక సంస్థల నియోజకవర్గంనుంచి శాసనమండలికి ఏకగ్రీవంగా ఎన్నికయిన శ్రీ రుద్రరాజు రామలింగరాజు గౌరవార్థం, పాత గన్నవరం పంచాయతీ సమితివారు ఎనిమిదవ శేషన సమితి కార్యాలయంలో సన్మానసభ జరిపారు. సమితి అధ్యక్షులు శ్రీ బోళ్ళ వెంకట సత్యనారాయణమూర్తి స్వాగత వక్తృత్వం సమర్పించి పూలమాలాంకృతులను గావించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శాసనసభ్యులు శ్రీ కిందర్లపల్లి రామభద్రరాజు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మంతెన వెంకటసూర్యసుబ్బరాజు, సిద్ధం మహాలక్ష్మి, ఎర్రాప్రగడ శ్రీరామమూర్తి, తల్లా సుబ్రహ్మణ్యం, పిఠాపురి గణపతి రావు ప్రసంగించారు. శ్రీ పసయాల గణేశ్వరరావు వందన సమర్పణం చేశారు.

డాక్టరు గోపాలరెడ్డి కార్యక్రమ

నెల్లూరు, సెప్టెంబరు 18— పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ ఉపనాయకులు డాక్టరు పి. జనార్దన గోపాలరెడ్డి 18 వ తేదీ పరిశ్రమదారి కార్యక్రమంలో విశ్రాంతి తీసుకుంటారు. 19 వ తేదీ ఉదయం మద్రాసుకు వెళతారు. అక్కడి నుంచి ఎన్నికల కార్యక్రమం ఏ. ఐ. సి. సి. పరిశీలకులతో పాల్గొంటారు. 17 వ తేదీన మద్రాసుకు వచ్చి అక్కడనుండి హైదరాబాద్ వెళతారని తెలుస్తున్నది.

నెల్లూరులో ఎన్. సి. సి. రైఫిల్ రేంజుకు వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.





విజయవాడలో ఆర్. సి. ఎం. స్కూలులో తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలియజేస్తున్న మంత్రి శ్రీ టి. వి. రాఘవులు

మహబూబాబాద్‌లో వర్తకుల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మహబూబాబాద్, సెప్టెంబరు 16— ఇటీవల ఇక్కడి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీయుతులు కళ్ళ రాజయ్య అధ్యక్షతన కిరాణా, జనరల్ వర్తక సంఘం వారి సమావేశం జరిగినది. శ్రీ కొండ్లె రామదేవు ప్రార్థన చేశారు. కార్యదర్శి శ్రీ చాదవరపు రామకృష్ణ వివేదికను సమర్పించారు. సంఘం ఉన్నతికై కృషి చేయవలసినదిగా శ్రీయుతులు పులిమాటి వెంకటనారాయణ, కోడమూరి రామలింగం, పాడవరపు సుందర రామయ్య, కవనాటి సూర్యనారాయణ, పెంబోతి, గోపికిషన్, అంబరీష, బాడుగెట్టి వెంకటయ్య, చాదవరపు పురుషోత్తం, యిరుకుళ్ళ రాజయ్య ఉపన్యసించారు. ఈ కింది సూచిత కార్యకర్తలను ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు : శ్రీ శ్రీపల్లెల్లు గోపికిషన్, ఉపాధ్యక్షులు : శ్రీ పులిమాటి వెంకటనారాయణ, ప్రధానకార్యదర్శి : శ్రీ కొండ్లె రామదేవు, ఉపకార్యదర్శులు : శ్రీ బొమ్మగాని అంబరీష, శ్రీ చాదవరపు సుందర్ గుప్త కోశాధ్యక్షులు : శ్రీ కోడుమూరి రామలింగం సభ్యులు : శ్రీయుతులు చిలివేరి జయరంధర్, జంగాల పోమేశ్వరరావు, చాదవరపు పురుషోత్తం, గణేషరాం, కస్తూరి గోపాల్, మోయిన్‌పాషా, బాడిగెట్టి వెంకటేశ్వర్లు, మాలెరత్నశేఖర్, కవనాటి సూర్యనారాయణ, బాడుగెట్టి శ్రీనివాసం.

ఖమ్మంలో అధ్యాపకమండలి సమావేశం

ఖమ్మం, సెప్టెంబరు 16— ఇక్కడి ఎస్. ఆర్. పి. జి. ఎస్. ఆర్. ఆర్ట్స్ సైన్సు కాలేజీకి చెందిన అధ్యాపకమండలి వారు ఇటీవల సమావేశమయారు. సమావేశానికి ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. కాలేజి సభ్యులు శ్రీ హీరాలాల్ మోరియా, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అక్కిరెడ్డి వరదయ్య ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.

యు. జి. సి. స్కేళ్ళను పెంచనే అమలు జరుపవలెనని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు.

కడప

కడప, సెప్టెంబరు 18— ఇక్కడి వైఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుపాటి యేసుదాసు స్థానం. ప్రిన్సిపాల్ శ్రీ సత్యనారాయణరావు అధ్యక్షులు. శ్రీ అంకిరెడ్డి నరసింహం కార్యదర్శిగా ఎన్నికయారు. "డిమాండ్స్ డే" జరిగింది.

బొగ్గుధరల పరిశీలక బృందం కొత్తగూడెం సందర్శన

కొత్తగూడెం, సెప్టెంబరు 16— బొగ్గు ధరల పరిశీలక బృందంవారు ఇటీవల కొత్తగూడెం కాలరీస్‌ను సందర్శించారు. పింగళేశ్ గనులను సందర్శించిన అనంతరం ప్రజాప్రతినిధులు కార్మిక నాయకులు, స్థానికులు, మేనేజ్ మెంటువారు, సమావేశమై తమ తమ అభిప్రాయాలు తెలియజేశారు.

పింగళేశ్ కాలరీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. కె. బిర్లా, అసిస్టెంటుగా జనరల్ మేనేజర్ శ్రీ పి. ఎల్. పి. కల్యాణ్, సీనియర్ మేనేజర్ శ్రీ ఎం. వాసుదేవన్, పాత పరిపాలనా అధికారి శ్రీ కె. సుందర్, తదితరులు పాల్గొన్నారు. గనుల మేనేజర్లు బృందంవెంట వుండి వారికి వివరించారు.

పల్లెలు పట్టాలు

ఖమ్మం : మదిర కాలేజీ కొండకాడి సభలో ప్రముఖ కార్మికులు శ్రీ కళ్యాణం రామారావు ఆకస్మిక మరణంపట్ల శ్రీ పాతూరి వెంకట్ మేయర్ అధ్యక్షతన సంతాప సభ జరిగినది. భారతీయ నాట్యమండలి కార్యదర్శి శ్రీ కోలాహలం వరదరాజు "హరిశ్చంద్ర" కాలనీమ ఏకపాత్రాభినయం ప్రదర్శించారు. మదిర చౌదరి దళంవారు "పల్నాటి యుద్ధం" బుర్రకథ చెప్పారు.

అనపర్తి : తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం కాలేజీ కొండకడుకలో ఇటీవల రాజమండ్రి లైన్స్టాబ్ ఇన్‌చార్జి అధికారి, శ్రీ కె. ఎల్. దత్తు కీ విలేకరిసెంటరుల ప్రారంభోత్సవం చేశారు. రామచంద్రపురం కాలేజీ భూమి తనఖా బ్యాంకు ప్రెసిడెంటు శ్రీ వడిల సత్యనారాయణరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు వి. వెంకట్రావు నాగిరెడ్డి, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, కొవ్వూరి బుచ్చిరెడ్డి, వడాల సుబ్బారెడ్డి, కొవ్వూరి రామకృష్ణారెడ్డి, పేడాపాటి సుబ్బారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. వందమంది కార్యదర్శులు కాలేజీకి శ్రీ ఎ. కోటేశ్వరరావు, సర్పంచ్ శ్రీ సత్తి తిరపతిరెడ్డి అధికారి కృతజ్ఞత అభినందించారు. డాక్టరు టి. గోపాలకృష్ణ, శ్రీయుతులు వి. ఎస్. వి. నరసింహారావు ఎస్. వరదాచారెడ్డి, ఎం. ప్రభాకరరావు తదితరులు వక్తలు విచ్చారు.

హిందూపురం : అనంతపురం జిల్లా పరిషత్తు అసిస్టెంట్ ఇంజనీరుగా ప్రమోషన్‌పై ఇటీవల అయిన మునిసిపల్ ఇంజనీరు శ్రీ పి. రామారావుకు పురపాలక సంఘం సిబ్బంది మునిసిపల్ సెక్రటరీ శ్రీ బాలకృష్ణారావు అధ్యక్షత వహించారు. మొదట సి. ఎల్. టి. వర్క్స్ మేనేజర్ శ్రీ సూర్యనారాయణరావు, అసిస్టెంటు శ్రీ హెచ్. శేషగిరిరావు ప్రసంగించారు. మునిసిపల్ వర్క్స్ మేనేజర్ శ్రీ కృష్ణమూర్తి వందనసమర్పణం చేశారు.

కరీంనగరం : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీమాన్ బాపనమల్లై జగన్నాథాచార్యుల రచించిన రైతు రామాయణం కావ్యగానం చేశారు. ఎల్. ఎల్. ఏ చైర్మన్ శ్రీ వి. వెంకటరామారావు సందర్భసమర్పణం చేస్తూ ఈ కావ్యం ప్రచురణకు గ్రంథాలయ సంఘం కృషి చేస్తుందన్నారు.

కన్నాపురం : శ్రీ వి. తిమ్మారెడ్డి యువకుడు రామయ్య అధ్యక్షతన యువకులు మొన్న ఇక్కడ సమావేశమై పోలవరం కాలూరు యువజన కాంగ్రెసుకు ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: అధ్యక్షులు : శ్రీ కె. సత్యనారాయణ రాజు, ఉపాధ్యక్షులు : శ్రీ సుందర పెంటయ్య, కార్యదర్శి : శ్రీ బొమ్మా సూర్యం, ప్రచార కార్యదర్శి : శ్రీ వి. సత్యనారాయణ.

కోరుకొండ : రెడ్‌క్రాస్ సొసైటీవారు వరదపాచేయగా, స్థానిక శ్రీ హరిరామ కళాశాల రక్త సమాజంవారి ఆధ్వర్యాన సమారు రెండు నెలల మంచి నిర్వహించిన పాలకేంద్రాన్ని ఇటీవల శ్రీయుతులు కర్నూల్ యువరాజు, యేడిది అమ్మిరాజు, వలవల రావు, పోతాపగడ సూర్యనారాయణ సందర్శించి, సమాజం కార్యక్రమాలను, పాలకేంద్రాన్ని తిలకించి, సమాజంవారి కృషిని ప్రశంసించి, వారి "మెచ్చి"పై పాంకేశక విద్యలలో పట్టభద్రులై వైశ్య సంఘాల ద్వారా జిల్లాలో పరిశ్రమను నెలకొల్పి, అటు సంఘానికి ఇటు జిల్లాకి సహాయపడేటట్టు పరిశ్రమవలెనన్నారు.

అనంతరం, ఏనోక కార్యక్రమాలలో పాల్గొన్న పిల్లలకు శ్రీ వాడకట్టు రామచంద్రమూర్తులకు బహుమతులు అందచేశారు.

తుని : తుని వారితో మానవ కార్యవిద్యా పాఠకవర్గాన్ని ఎన్నుకొన్నారు : అధ్యక్షులు శ్రీ రాం జయరామయ్య, ఉపాధ్యక్షులు : శ్రీ తాళ్ళూరి వీరభద్రరావు, కార్యదర్శి : శ్రీ తాళ్ళూరి సూర్యనారాయణమూర్తి, సహాయ కార్యదర్శి : శ్రీ పెనుగొండ అయ్యన్న : సభ్యులు : శ్రీయుతులు దొడ్డి వీరభద్రరావు పైడా జగన్నాథం, తాళ్ళూరి కృష్ణమూర్తి మండల్లి నరసింహమూర్తి, ఉత్తూరి సూర్యనారాయణ, దుర్గం ముసలిబాబు, పెనుగాల రత్నాకర పెనుబ్రాహ్మణ, ఉర్లగ వెంకటరమణ గారి వెంకటేశ్వరు తాళ్ళూరి సుబ్బారావు, కొత్త పోతేశ్వరరావు.

సంద్యాల : స్థానిక వర్తకుల సంఘం వారు మొన్న దిల్లీలో జరుగుతున్న జయప్రదంగా తిరిగివచ్చిన శ్రీయుతులు ఎం. రామయ్యకు వెండి సత్కారపత్రం గౌరవార్థం ఇక్కడ ఏర్పరుచుకున్న జరిగినది. వారి సన్మానించారు.

గుంతకల్లు : పట్టణ విద్యార్థి యువజన కాంగ్రెసు కార్యకర్తల సమావేశం కేంద్ర కార్యనిర్వాహకవర్గంగా ఎన్నుకొన్నారు : బాలుర ఉన్నత పాఠశాల తుమ్మల కృష్ణ, రామయ్య, కె. ప్రభాకర్ రెడ్డి ఎస్. ఆర్ఎల్ నారాయణ, ఎం. సుంకన్న, జి. రాఘవులు, ఎం. లక్ష్మీనరసయ్య, జి. తమ్మారెడ్డి, కె. ఎం. రంగనాయకులు, ఎ. వాగేశ్వరరావు, కె. సంజీవకుమార్, ఎం. సత్యనారాయణ, బాలికల పాఠశాల తరపున కె. వి. సూర్యకుమారి, డి. ఎం కుసుమ, ఎం. విజయలక్ష్మి, టి. రామాంజమ్మ, ఎం. వసంతకుమారి, వి. కస్తూరి ఎం. ఎ. అంజనమ్మ, జి. గంగాదేవి, పి. నాగమణి, పి. కంటకుమారి, వి. లలిత. పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆర్. ఎం. వెంకటేశ్వర్లు అధ్యక్షత కాంగ్రెసు ఎన్నికలు జరిగినవి. పట్టణ యువజన కాంగ్రెసు కమిటీకి పి. వెంకటస్వామి, జిల్లా కాంగ్రెస్ కమిటీకి శ్రీ కె. పి. ఇ. ఎన్నికయినట్లు శ్రీ కె. వి. ఇ. ఎన్నికయినట్లు సర్టిఫికేట్లు అందజేశారు.

వాణిజ్యేతర రంగాలలో వైశ్యుల ప్రాబల్యం

పెంపొందించుకొనవలెనని

పెద్దాపురం సభలో హితవు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, సెప్టెంబరు 16— ఇక్కడి ఆర్యవైశ్య సేవాసంఘం 40వ వార్షికోత్సవం మొన్న జరిగినది. సభకు కాపనమండలి సభ్యులు శ్రీ పైడా వెంకటనారాయణ అధ్యక్షత వహిస్తూ, విద్యలకు తగిన విద్యాలయాలను చెప్పుకుపలెనని కోరారు. కేవలం వ్యాపారం పైనవేకాక, ఇతర వినయాలపై కూడా వైశ్యులు తమదృష్టిని కేంద్రీకరించి తగినట్లు శ్రీ వెంకటనారాయణ హితవు చెప్పారు.

కాకినాడ స్టేట్ బ్యాంకు ఏజెంటు శ్రీ ఎస్. ఎస్. ప్రకాశంపు ప్రసంగిస్తూ కట్టుబడి, సహకార నేత, దారుణకరంటి చేతివృత్తులను చేపట్టి, కొంతమంది కడుపేద వర్గీయులకు జీవనోపాధి కల్పించడం అవసరమని సూచించారు. రిజిస్ట్రేషన్ మంత్రిగా పెండి గ ఇంజినీరు శ్రీ కొత్త సుబ్బారావు ఉపన్యసిస్తూ, వైశ్య విద్యార్థులు క్షణించి చదివి "మెరిట్"పై పాంకేశక విద్యలలో పట్టభద్రులై వైశ్య సంఘాల ద్వారా జిల్లాలో పరిశ్రమలను నెలకొల్పి, అటు సంఘానికి ఇటు జిల్లాకి సహాయపడేటట్టు పరిణతులవలెనన్నారు.

అనంతరం, ఏనోక కార్యక్రమాలలో పాల్గొన్న పిల్లలకు శ్రీ వాడకట్టు రామచంద్రమూర్తులకు బహుమతులు అందచేశారు.

తూ. గో. జిల్లా వారితో మానవ కార్యవిద్యా పాఠకవర్గాన్ని ఎన్నుకొన్నారు : అధ్యక్షులు శ్రీ రాం జయరామయ్య, ఉపాధ్యక్షులు : శ్రీ తాళ్ళూరి వీరభద్రరావు, కార్యదర్శి : శ్రీ తాళ్ళూరి సూర్యనారాయణమూర్తి, సహాయ కార్యదర్శి : శ్రీ పెనుగొండ అయ్యన్న : సభ్యులు : శ్రీయుతులు దొడ్డి వీరభద్రరావు పైడా జగన్నాథం, తాళ్ళూరి కృష్ణమూర్తి మండల్లి నరసింహమూర్తి, ఉత్తూరి సూర్యనారాయణ, దుర్గం ముసలిబాబు, పెనుగాల రత్నాకర పెనుబ్రాహ్మణ, ఉర్లగ వెంకటరమణ గారి వెంకటేశ్వరు తాళ్ళూరి సుబ్బారావు, కొత్త పోతేశ్వరరావు.

ఆత్మకూరు బస్సుస్టాండుకు మంత్రిచే ప్రారంభోత్సవం

నెల్లూరు, సెప్టెంబరు 16— నెల్లూరు, ఉత్తరాంధ్ర జిల్లాలోని ఆత్మకూరు పట్టణంలో విశాఖపట్టణంలో 18 వ తేదీన రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి శ్రీ ఎన్. చెంచురామయ్యగారు ప్రారంభోత్సవం జరిగినది. సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. మాలకొండయ్య అధ్యక్షత వహించారు. మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ ఎన్. ఎం. ముత్తుకృష్ణ అతిథులకు స్వాగతం పలికారు.

మంత్రి శ్రీ చెంచురామయ్యగారు మాట్లాడుతూ తన్ను జిల్లా కేంద్రంలోనే ఉన్నా రాకపోవడం విశాఖ ప్రదేశాలను ఏర్పాటు చేయవలసినదిగా వచ్చారు. మునిసిపల్ హెడ్ ఆఫీసరు శ్రీ గోపాలరావు వందనసమర్పణం చేశారు.

కరీంనగరం జిల్లాలో రాష్ట్ర అభివృద్ధి ఋణాలు

కరీంనగరం, సెప్టెంబరు 16—రాష్ట్ర అభివృద్ధి ఋణాలకై పేర్కొనబడిన ఈ 16 కేంద్రాలలో ఎత్తివేయబడిన పేరిరాజాపల్లి మరియు కరీంనగరంలో కలెక్టరు శ్రీ పి. వి. రావు పేర్కొన్నారు.

ద్వారంవారి శిష్యుని ఫిడేలు రాగాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, సెప్టెంబరు 16— ఇక్కడ శ్రీ కృష్ణోత్సవం చివరిరోజు కార్యక్రమంలో స్థానిక శ్రీ రేణుగోపాల స్వామి సన్నిధిన శ్రీ ద్వారం వాయులుగారి శిష్యులు శ్రీ చిత్తూరువాసం నారాయణగార్ల ఫిడేలు వాద్య కచేరి 13 వ తేదీ రాత్రి ఏడు నుండి 11 గం॥ల వరకు నాలుగు గంటల పాటు అద్భుతంగా జరిగినది.

మైసూరు ఆస్థాన విద్వాంసులు శతమృదంగ శ్రీ చింతలపల్లి వెంకట్రావు ముఖ్య అతిథిగా వచ్చి అనేక మంది అతిథులకు వాద్య సంగీతానందం అనుభవించి, శ్రీ కార్యక్రమాన్ని ప్రశంసించి, సమితి తరపున స్వర్ణాంగళీయం ప్రదానం చేశారు.

సమితి సహాయ కార్యదర్శి సంగీత విద్వాన్ శ్రీ చింతపల్లి నాగరాజారావు వర్యవేక్షణ కింద అయిదు రోజులపాటు ఈ శ్రీకృష్ణోత్సవాలు నిర్వహించారు.

గుడేపల్లి మహిళా మండలి కృషికి ప్రశంస

పెద్దాపురం, సెప్టెంబర్ 16—రాగంపేట వంచాయతీ సమితి పరిధిలో గుడేపల్లి మహిళా మండలిని ఇటీవల తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ వి. ఎస్. ఎల్. నరోత్తమ్ కాకినాడలో సందర్శించి అభివృద్ధి కార్యక్రమాల వ్రాతకి అభినందించారు. ఈ సందర్భంగా వర్సంట్ శ్రీ వేమన్న రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ కలెక్టరు గారు ఈ మహిళా మండలికి "గ్రాంట్స్ ఇన్ ఎయిడ్" పథకంకింద రు 250 లు అందచేశారు. అంతకుముందే ఈ సంస్థకు మూడు రూపాయల చొప్పున శ్రీ ఎమ్. మల్లి బసవరాజును ఆమె అభినందించారు. డి. డి. ఓ. శ్రీ గొడవర్తి సత్యారావు, మహిళా సంక్షేమ కుమారి మాడపనేని ఎమలు, మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి కాంతాబాయి చిత్తూరు కుమ్మమ్మ ప్రసంగిస్తూ మహిళా మండలి చేపట్టిన వివిధ కార్యక్రమాలకు విలువ తగ్గుపై అధికారులకు కృతజ్ఞతలు వెల్లడించారు.

తంతి, తపాలా శాఖ

తుమకూరు పోస్టు ఆఫీసు మరియు ఎస్. పి. ఎం, క్వార్టర్స్ నిర్మాణానికై 29-9-1966 సాయంత్రం నూరు గంటల వరకు టెండర్లు ఆహ్వానించడమైనది. వివరములకు (పి & టి) హెచ్. నెం. 3-4.339, బంజారాపురం, హైదరాబాద్-27 కే, సీల్డ్ అయిదం రేట్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనాలేయబడిన మొత్తము రు 86,258/- టెండరు ఫారం విలువ రు 5/- ఇతర వివరాలకు 4-9-1966 మరియు 21-9-1966 ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడండి.

DA-6 (3117/66).

వర్గీకృత ప్రకటనలు

అమ్మకము

ఫౌంటెన్, ఇంటర్నేషనల్ D 217 బ్రాండు ఎమ్మెల్సీ, ప్రిమియర్ పెన్, ఇటీలిన్ రీబోర్డ్ చొయబడి మంచి కండిషన్‌లో ఉన్నది.

వజయవాడ : రామకృష్ణ వస్త్రాలయము, కృష్ణాపురం, వ. గో. జిల్లా.

పేరు మార్పు

నన్నపనేని పెట్టి మూడు రమ అనబడు యదా... పుత్రామయ్యపెట్టి అను నేను 19 సంవత్సరాముల వయస్సు కలిగి చదువు గలదు. ఇంతకు నెలందు 2,21 చొప్పుమిట్ట (గ్రామము మరియు పోలీసుస్టేషను) నిద్రపరుచు... కడపటి, ఆంధ్రప్రదేశ్‌లో నివసించుచున్నాను. నా ప్రస్తుతపు పేరును యాదాటి వెంకట సుబ్బారావయ్యగా మార్చు దానికంటికాని ఇందు మూలమున ఎల్లరకు తెలియచేయుచున్నాను.

బహిరంగ వేలము

శ్రీ బాలాజీ పైనాన్సు కార్పొరేషను లిమిటెడ్ — ఒంగోలు.

మా పైనాన్సు బ్రాంచి మీద పేజీ నెంబరు 1968 మొత్తం రు. ఎం. వెంకటాచారి నెం. ఎ ఎ ఎ. 4324 రు. తి 10-10-1966 బోడపాటిగారు సాయంత్రము గం 5.00 అయినా అతిముఖ్య బహిరంగవేలము జరుపబడుచున్నది. వేలంపాటలు జరుగు సంస్థ వెంట గోర్తుము.

శ్రీ బాలాజీ పైనాన్సు కార్పొరేషను, లిమిటెడ్ - రాజమండ్రి.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లోని ఎనిమిదో పెన్షనర్ ట్రైనింగ్ పి. టి. ప్రిన్సిపాల్ ఉద్యోగార్థులై పంపబడినవి. దరఖాస్తులు కోరుచున్నవి. దరఖాస్తులను ఇంజనీరింగులో డిగ్రీ లేక పట్టభద్రులు కాంది, ఏ పాఠశాలలో కనీసం 5 క్రింద అనుభవ ప్రిన్సిపాల్ లేదా పోర్టు ఇన్‌స్పెక్టర్‌గా ఏడు సంవత్సరాల అనుభవం కలిగియుండు. ఇటువంటి ఉద్యోగంలో ఇటీవలనే రిటైరైనవారు లేదా ఇంకా పర్యవేక్షణలో పనిచేస్తున్నవారు దరఖాస్తు చేయకూడదు.

అర్హులైన మరియు అనుభవంపై వేతనం ఆధారపడియుండును.

దరఖాస్తు నెం. 1038, C/o "ఆంధ్రజ్యోతి" విజయవాడ కార్యాలయానికి.

ఆకాశవాణి

ఆదివారం, సెప్టెంబర్18

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి, 6.50 బజారు వరుసలు, 7.15 సంగీత కథలు, 7.30 అమరవాణి, 8.30 పొమ్మరిల్లు, మ॥ 12.30 దాసా కృష్ణమూర్తి వీణ, 1.00 రంగనాథ్, 3.00 హైదరాబాద్ వార్తలు, సా॥ 5.30 స్థానిక ప్రసారములు, 5.35 పూర్వ గ్రామ పురోగతి, 6.00 వాద్యబృందం, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 సుబ్బు ప్రసారములు, 6.30 సంగీత సేవలు, 7.15 దీక్ష, 7.30 సమసమాజోద్యమ, రుక్మిణీపురాణం, 7.45 మన సంస్కృతి ప్రసంగం, 7.50 చిత్రకళగంగిత, 8.30 దాసా కృష్ణమూర్తి వీణ, 9.30 విజయవాడ సంగీతం 9.45 వి. వి. కథకుడు.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి, 6.50 వాద్యగోష్ఠి, 7.15 సంగీతకథలు, 7.30 అమరవాణి, 7.45 సుగుణసంగీతం, 8.30 సంగీతామృతం, మ॥ 1.00 రంగనాథ్, 1.40 చిత్రపటాలు, 2.00 లలిత సంగీతం, 2.30 రాలిపోదాం, 4.00 "ఆంధ్రజ్యోతి" సంగీత కథలు, సా॥ 5.30 స్థానిక ప్రసారములు, 5.35 విజయవాడ వార్తలు, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 సుబ్బు ప్రసారములు, 6.30 వాద్య సాయిక విజయాలు, 7.15 రామ నామ సంకీర్తనం, 7.30 సమస్యాపూరణం, 7.45 చిరాయువు వాసుదేవరావు, 8.00 సంగీత సంస్కృతి, 8.30 సుగుణసంగీతం, 8.45 వీణ, 10.15 పై. కళ్యాణరామారావు : సితార్, తూనుపుపాట, 8.30 సుగుణలాలి, 8.35 చిత్ర వీణ, 10.15 పై. కళ్యాణరామారావు : సితార్.

హైదరాబాద్ - బి

49.42 మీ (3055 కిలో సై)

ఉ॥ 6.00 హైదరాబాద్ ఎ వార్తలు, మ॥ 12.30 గానమధుర 1.00 హైదరాబాద్ ఎ వార్తలు 2.10 విజయవాడ స్టుడి, 2.20 హైదరాబాద్ ఎ వార్తలు, సా॥ 5.30 హైదరాబాద్ ఎ వార్తలు, 7.15 హైదరాబాద్ ఎ వార్తలు, 9.30 విజయ సంగీతం, 9.45 కర్ణాటక సంగీతం.

మద్రాస్ - ఎ

416.7 మీ (720 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 7.00 జానపద తరంగం, 7.30 విజయవాడ స్టేషన్ తరంగం, 7.45 వాద్య గోష్ఠి, 10.15 దాసా సంగీతం, 10.30 చిత్రగానం, మ॥ 12.00 కీర్తనమాలా, 1.00 ఎన్. పి. కాంత దమయంతి, 1.40 చిత్రగానం, 3.00 చిత్రగానం, 4.30 కదయబల్లాడ్ ఎస్ వెంకట్రావన్ సా॥ 5.30 మనోహర సంగీత : వీణ, 6.30 చిత్రగానం, 6.41 దాసా సంగీతం, 7.00 సుమధురగీతం, 7.30 వ్యవసాయదారులకు 8.15 రేడియో మ్యూనికేట్, 8.30 శ్రోతల కొరకు పాటలు, 9.30 సంగీతసమ్మేళనం, 10.30 చిత్రగానం, 11.30 హ

బాలల సంక్షేమానికి తోడ్పడగా కృషి

ప్రతిజిల్లాలో సేవా కేంద్రాలను కూడా నిర్మించదలచినట్లు లక్ష్మీ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 16— ప్రతి జిల్లాలో ఒక వర్కింగ్ హోమ్, డెవలప్‌మెంట్ బ్లాకులో చిల్డ్రన్స్ హోమ్, మేజర్ పంచాయతీలలో బాలలకు పబ్లిక్ వర్కర్సు సమకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకం రచించినదని మహిళా సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి టి. ఎస్. వదాలక్ష్మి మొన్న పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

ఈ పథకాన్ని వచ్చేనెల ప్లానింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతాకు సమర్పించగా జరిగినట్లు శ్రీమతి వదాలక్ష్మి తెలియజేశారు.

తెలంగాణా ప్రాంతంలోని లంబాడీలు, మరికొన్ని జాతుల వారిని వెనుకబడిన తెగల కింద చేర్చే సమస్యను శ్రీ అశోక్ మెహతా, శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ డి. సంజీవయ్యలతో ఏర్పాటు చేయబడిన, కాబినెట్ సబ్ కమిటి పరిశీలిస్తున్నదని ఆమె తెలియజేశారు.

లంబాడీలను ఆంధ్ర ప్రాంతంలో వెనుకబడిన తెగవారిగా పరిగణిస్తుండగా, తెలంగాణా ప్రాంతంలో పరిగణించడం లేదని అన్నారు.

సికిందరాబాదు కంటోన్మెంటు ప్రాంతానికి నీటి సరఫరా పథకం

సికిందరాబాదు కంటోన్మెంటు ప్రాంతానికి రు 21.64 లక్షల అప్పుతో నీటిసరఫరా పథకం మంజూరు చేయబడినదని, ఈ పథకం త్వరలో చేపట్టబడుతుందని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ తమకు చెప్పినట్లు శ్రీమతి వదాలక్ష్మి తెలియజేశారు.

కంటోన్మెంటు వర్కులతోపాటు శ్రీమతి వదాలక్ష్మి గత వారం ఢిల్లీలో శ్రీ చవాన్‌ను కలుసుకొని, రక్షణ మంత్రిత్వ శాఖ అధీనంలోవున్న కంటోన్మెంట్ ప్రాంతానికి సమకూర్చవలసియున్న సౌకర్యాల విషయమై చర్చించారు.

గత 12 సంవత్సరాలుగా అవరిష్కృతంగాయున్న నీటి సరఫరా పథకం మంజూరు చేయబడినదని ఆమె చెప్పారు.

కంటోన్మెంటు ప్రాంతంలో రక్షణ మంత్రిత్వశాఖ అధీనంలోవున్న స్థలాలలో స్కూల్స్, కాలేజీలను అడవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించే విషయంలో రక్షణ మంత్రిత్వశాఖకు ఎట్టి అభ్యంతరాలులేవని అన్నారు.

ప్రభుత్వోద్యోగులు సమ్మె చేయడాన్ని నిషేధిస్తూ మైసూరు ప్రభుత్వం సెప్టెంబర్ 15వ తేదీన ఒక ఆర్డినెన్సును జారీ చేసినట్లు బెంగుళూరు వార్త.

హైదరాబాద్ హిందీ ప్రచార సభ రజతోత్సవాల సందర్భంలో బహుమతి ప్రదానం చేస్తున్న శ్రీ పి. వి. రాజమన్నార్

అజాంజాహి మిల్స్ గుమాస్తాల సంఘం

అధ్యక్షునిగా శ్రీ బి. హెచ్. నాగభూషణరావు ఎన్నిక

హైదరాబాద్, సెప్టెంబర్ 16— అజాంజాహీ మిల్స్ గుమాస్తాల సంఘం అధ్యక్షులుగా శాసన సభ్యుడు శ్రీ బి. హెచ్. నాగభూషణరావు ఇటీవల జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఎన్నికైనారు.

మిల్లులోని సీనియర్ క్లర్క్ శ్రీ ఆర్. రామదేవరావు సభకు అధ్యక్షత వహించారు.

కార్యవర్గానికి ఈ క్రిందివారిని కూడా ఎన్నుకచేశారు. ప్రధాన కార్యదర్శి:- శ్రీ ఆర్. రామదేవరావు. ఉపాధ్యక్షులు:- శ్రీ కె. ఎమ్. సాల్మన్, కార్యదర్శి:- శ్రీ ఆర్. చిరంజీవి, కోశాధికారి:- సాహెబ్ హుస్సేన్, ఆర్గనైజర్:- శ్రీ జి. నరసింహం, సభ్యులు:- శ్రీ డి.ఎన్.కె.వి. ప్రసాదరావు, శ్రీ వి. పద్మనాభం.

మద్రాసు ఎం. ఎల్. ఏ. శ్రీ పరమేశ్వరన్ మృతి

మద్రాసు, సెప్టెంబర్ 16— మద్రాసు అసెంబ్లీ సభ్యుడు శ్రీ వి. పరమేశ్వరన్ హృద్రోగంవల్లరిన్న ఇక్కడ తమగృహంలో మరణించాడు. ఆయన వయస్సు 52 ఏళ్ళు.

శ్రీ పరమేశ్వరన్ ప్రముఖ హరిజన నాయకుడు, మద్రాసు మాజీ మంత్రి.

త్వరితంగా, చౌకగా భవనాల నిర్మాణం

శాస్త్రీయ పద్ధతిలో పరిశీలనలు జరగాలని రాష్ట్రగవర్నర్ శ్రీ థానుపిళ్లై సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబరు 16— త్వరితంగాను, చౌకగాను భవనాల నిర్మాణానికి వీలుగా ఈ పరిశ్రమకు సంబంధించిన ఆర్థిక విధానాలను శాస్త్రీయ పద్ధతులలో పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టం థాను పిళ్ళై నేడు సూచించారు.

భవన నిర్మాణ పరిశ్రమకు సంబంధించిన అంశాలపై జాతీయ భవన నిర్మాణ సంస్థ నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన రెండురోజుల గోష్ఠికి ఆయన ప్రారంభోత్సవం చేస్తూ, మన ఆర్థికాభివృద్ధి కార్యకలాపాలలో నిర్మాణ పరిశ్రమకు ప్రముఖపాత్ర వున్నదని ఆర్థికాభివృద్ధి ప్రణాళికలలో మూడవ 40 నుంచి 50 సంతుల వరకు ఈ నిర్మాణ కార్యక్రమాలకే వినియోగం కాగలదని అన్నారు.

దక్షిణప్రణాళిక ముసాయిదాలో ఈ రంగానికి సరిసమాన కోట్ల రూపాయిలవరకు కేటాయించబడిన దన్నారు.

ఈ కారణంగా ఇంకా మనం పాత విధానాలనే అవలంబించడం ఎంతవరకు సమంజసమో తీవ్రంగా యోచించాల్సారు.

భవన నిర్మాణ పరిశ్రమను ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలనుగురించి గవర్నర్ ప్రస్తావించారు.

ఈ గోష్ఠి ప్రారంభోత్సవ సభకు రాష్ట్ర ఆర్థిక, పరిశ్రమల మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షతవహిస్తూ ఒక్క ఇంజనీర్లను నియమిస్తే భవన నిర్మాణ కార్యకలాపాలకు సంబంధించిన మిగతా అన్ని విషయాలు సక్రమమైన పద్ధతిలో లేవని, ప్రభుత్వ ప్రణాళికా కర్తలు కూడా దీనిని నిర్లక్ష్యం చేశారనిఅన్నారు.

జాతీయ భవన నిర్మాణ సంస్థ జాయింటు డైరెక్టర్ ఎం. ఎ. హసీన్ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

ప్రొడక్టివిటీ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎల్. భండారి వందన సమర్పణ చేశారు.

పాల్వాట్‌కు సమీపం అయిదు మైళ్ళ దూరంలో పుదుప్పేరి వద్ద సున్నితమైన వరికాల ఫ్యాక్టరీ నిర్మాణం వచ్చే సంవత్సరం మధ్యలో ప్రారంభమౌతుందని తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్ విధాన సభలో అల్లరిచేసిన వ్యక్తి

భోపాల్, సెప్టెంబర్ 16— మధ్యప్రదేశ్ విధానసభలో నిన్న సాయంకాలం కాల్ అటెన్షన్ తీర్మానంపై జరుగుతున్న చర్చను మిక్కిలి ఆసక్తితో వింటున్న సభ్యులు ప్రేక్షకుల గ్యాలరీలో వున్న ఒక వ్యక్తి కరవస్త్రాల వర్షాన్ని కురిపించి, సభంతా మార్మోగిపోయేట్టు వినాదాలు చేయడం చూచి విస్మితులైనారు.

కాని, కొన్ని నిమిషాల తర్వాత పట్టబడిన వ్యక్తిని చూచి, అతడు తెండేళ్ళ క్రితం ఇదే విధంగా సభలో అల్లరిచేసిన హందన్‌లాల్ అను వ్యక్తి అని తెలుసుకొని, సభ్యులందరు ఏకగ్రీవంగా కొన్నారు.

1964 మార్చిలో సభలో గల్లంతు చేసినందుకు హందన్‌లాల్‌ను జైలులో పెట్టారు.

ఈసారి అతని అపరాధాన్ని గురించి హక్కుల కమిటీ విచారణ జరిపి, మరల జైలు శిక్ష విధించాలని నిర్ణయించింది. సభవారు కమిటి సూచనను ఆమోదించారు. ప్రస్తుత సమావేశాలు ముగిసేవరకు అతనిని జైలులో వుంచాలని సభ తీర్మానించింది.

కొత్త భోపాల్ టెక్స్‌టైల్ మిల్లు మూసివేత కారణంగా ఉత్పన్నమైన పరిస్థితిని గురించి చర్చ జరుగుతుండగా సభలో ఈ సంఘటన జరిగింది.

శ్రీ దేవరాజు వేంకట కృష్ణారావు కాలధర్మం

తొలి తెలుగు డిటెక్టివ్ రచయిత

రాజాం, సెప్టెంబరు 16—"వాడేవీడు" "నేనే" "కాబూరాయి" మొదలైన ప్రఖ్యాత డిటెక్టివ్ నవలలను వ్రాసి, బహుమంది పేరుగాంచిన గ్రంథమాల, ముద్రాక్షర శాలలను స్థాపించి నిర్వహించిన తొలి తెలుగు డిటెక్టివు రచయిత శ్రీ దేవరాజు వేంకట కృష్ణారావు తమ 80వ ఏట 13 వ తేదీ రాత్రి శ్రీకాకుళం జిల్లా రాజాంలో కాలధర్మం చెందారు.

శ్రీ కృష్ణారావు రచించిన "కృష్ణరాయ భారం" "వంజయ రాయబారం" విశ్వవిద్యాలయాలలో తెలుగు ప్రధాన పాఠ్య గ్రంథాలుగా లోగడ నిర్ణయించారు.

వారు బరంపురం నుంచి మనూరు వదిహేను (1912-1959) సంవత్సరాలు "నిజాలాంధ్రవాణి" అనే వారపత్రికను నిర్వహించారు. శ్రీ నాగిరెడ్డి తమ నిర్ణయం విషయమై పునరుద్ఘాటించారు.

"కడప తాలూకాలోగాని, రాష్ట్రంలో మరి కొన్ని దుర్భిక్ష ప్రాంతాలలోగాని దుర్భిక్ష పరిస్థితి విషయమై ప్రభుత్వం గట్టి చర్యలేమీ తీసుకోలేదని ముఖ్యమంత్రి వ్రాసిన లేఖలు తెలుస్తున్నవి. కడప తాలూకాలో ఇంతకు ముందెన్నడూ లేని విధంగా దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినట్టు అందరికీ తెలుసు. ఇటువంటప్పుడు పరిస్థితి పూర్తిగా ప్రభుత్వం అదుపులో వున్నదని చెప్పడం సక్రమమైనది కాదు. కావున నేను రేపటినుంచి అమరణ నిరాహారదీక్ష ప్రారంభించదలచాను" అని శ్రీ నాగిరెడ్డి తమ లిఖిత పూర్వక ప్రకటనను పత్రికా ప్రతినిధులకు నంపి ఇర్చారు.

ధరవరలు

సెప్టెంబర్ 16

కొత్తపేట (ఫోన్ 43007)

[illegible]	32
[illegible]	360.00
పాలకొల్లులో కొత్త	310.00
పాతవి	350.00
తణుకు పశ్చిమం పాతవి	320.00
కొత్త	300.00

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	350.00
" 10 గ్రాములు	3.60

ధాన్యం ధరలు

తక్కువ 75 కిలోగ్రా	29.24
పంబర్లు (కిలిది)	35.25

అపరాలు

కందులు 100 కిలోగ్రా	75.00
మినుములు	115.00
పెసలు	90.00
శనగలు	135.00
వేరుశనగకాయ	147.82
వేరుశనగనూనె	481.90
వేరుశనగపప్పు	218.75

నిత్యం ధరలు

పంబర్లు (కిలిది) 100 కిలోగ్రా	76.02
అక్కుడ	83.45

మద్రాసు మార్కెట్ (ఓపెనింగ్)

మద్రాసు, సెప్టెంబర్ 16—

వేరుశనగనూనె	430.00
ఆముదంనూనె	350.00
వేరుశనగపిండి	45.0
వేరుశనగపప్పు	170.00

హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 16— శ్రీ కె. జయప్రకాష్‌రావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈవిధంగా వున్నాయి (ఫోన్ నెం. 43989).

(ధరలు 100 కె. జి. లకు)

సమవు	120.00	126.00
కందులు	80.00	85.00
ఎర్రకందులు	75.00	78.00
పెసలు	95.00	102.00
మినుములు	106.00	112.00
శనగలు	150.00	112.00
పల్లి ఉలవలు	72.00	75.00
తెల్ల ఉలవలు	70.00	72.00
నల్లం	85.00	80.00
తెల్లతుమ్మలు	60.00	65.00
బియ్యం	585.00	615.00
బెంగుళూరు	130.00	170.00
నువ్వులు (ఎర్రవి)	175.00,	180.00
తెల్లగడ్డలు	44.00	48.00
తమలపాకులు	120.00	125.00
నువ్వులు (తెల్లవి)	220.00	250.00
వత్తిగింజలు	75.00	85.00
పెద్ద కందిపప్పు	117.00	119.00
చిన్న కందిపప్పు	108.00	110.00
పరిశనగపప్పు	121.00	122.00
పసియాలు	190.00	250.00
ఇలాతికాయ (కొత్తది)	140.00	150.00
ఇలాతి పలుకులు (పెద్దవి)	250.00	260.00
ఇలాతి పలుకులు (చిన్నవి)	180.00	193.00
ఆముదాలు	128.00	135.00
మిరపపప్పు	137.00	140.00
గోధుమలు	140.00	145.00
ఎర్ర గోధుమలు	100.00	115.00
నుక్కగోధుమలు	130.00	135.00
పెసరపప్పు	180.00	188.00
పలుకునూనె	47.50	48.00

"అమరణ నిరాహార దీక్ష నిర్ణయంలో ఎట్టి మార్పులేదు"

శ్రీ టి. నాగిరెడ్డి పునరుద్ఘాటన

అనంతపురం, సెప్టెంబరు 16— అనంతపురం జిల్లాలోని కదిరి ప్రాంతాన్ని, ఇంకా ఇతరమైన కరవు గురి అయిన మరికొన్ని ప్రాంతాలను దుర్భిక్ష ప్రాంతాలుగా ప్రకటించాలని, ఇందు నివారణకు వత్తర సహాయక కార్యక్రమాలు అరంభించాలని కోరుతూ నేటి నుంచి కదిరిలో అమరణనిరాహార దీక్షను ప్రారంభించనున్నట్టు ఆతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి నిన్న పునరుద్ఘాటించారు.

పరిస్థితి అంతా ప్రభుత్వం అదుపులో వున్నదనుచు, అమరణ నిరాహారదీక్షను ప్రారంభించవలదని ఈ నెల 12 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేసినప్పట్టికీ, శ్రీ నాగిరెడ్డి నిర్ణయంలో ఏమైనా మార్పువస్తుందా అని పత్రికా ప్రతినిధులు ప్రశ్నించగా, శ్రీ నాగిరెడ్డి తమ నిర్ణయం విషయమై పునరుద్ఘాటించారు.

"కదిరి తాలూకాలోగాని, రాష్ట్రంలో మరికొన్ని దుర్భిక్ష ప్రాంతాలలోగాని దుర్భిక్ష పరిస్థితి విషయమై ప్రభుత్వం గట్టి చర్యలేమీ తీసుకోలేదని ముఖ్యమంత్రి వ్రాసిన లేఖలు తెలుస్తున్నవి. కదిరి తాలూకాలో ఇంతకు ముందెన్నడూ లేని విధంగా దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినట్టు అందరికీ తెలుసు. ఇటువంటప్పుడు పరిస్థితి పూర్తిగా ప్రభుత్వం అదుపులో వున్నదని చెప్పడం సక్రమమైనది కాదు. కావున నేను రేపటినుంచి అమరణ నిరాహారదీక్ష ప్రారంభించదలచాను" అని శ్రీ నాగిరెడ్డి తమ లిఖిత పూర్వక ప్రకటనను పత్రికా ప్రతినిధులకు నంపి ఇర్చారు.

పశ్చిమగోదావరిలో సయోధ్యవర్గం బలం పెరుగుదల

ఏలూరు, సెప్టెంబరు 16— పశ్చిమగోదావరి జిల్లా పి.సి.సి సభ్యులలో ఇటీవల కొన్ని మార్పులు వచ్చాయని తెలుస్తున్నది.

లోగడ సయోధ్య వరానికి అడుగుడు పి. సి. సి. సభ్యుల సర్దుకు లభించగా ఇప్పుడు ఎనిమిదిమంది సమర్థన లభించినట్టు ఆ వర్గం నాయకులు ఒకరు నిన్న తెలిపారు. మొత్తం 17 మంది పి సి సి. సభ్యులు ఈ జిల్లాలో వున్నారు.

విజయవాడ, సెప్టెంబరు 16— ఇక్కడి నిజాలాంధ్ర ప్రచురణాలయం భవనంపై 17వ శేదీ సాయంత్రం అడు గంటలకు ప్రాచీన అభ్యుదయ రచయిత శ్రీ సుందర సత్యనారాయణ తాను కొత్తగా వ్రాసిన "శిక్షుణ" నాటికను చదివిస్తారని సంపాదకులు శ్రీ నిడమర్తి ఉమారాజేశ్వరావు తెలియజేశారు.

రాష్ట్రంలో పంటల పరిస్థితి

సంతృప్తికరంగా వున్నట్టు డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 16— వికారాబాదు సమితి వర్షసభ్య సమావేశం ఇటీవల జరిగింది. జిల్లా ప్రాంతంలో ఆహారపరిస్థితిని గురించి సమావేశంలో ప్రముఖంగా చర్చించారు.

ఈ సందర్భంగా సమితి సభ్యులమధ్యే గెలిచి అర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పసంగిస్తూ రాష్ట్రంలోని పంటల పరిస్థితి గురించి బోల్చిచూస్తే చాలా మెరుగుగా వున్నదని అన్నారు ఆహార ధాన్యాలపంపిణీ కూడా సక్రమంగా జరగాలని ఆయన అన్నారు.

నేడే విడుదల

17-9-1966

అత్యద్భుత సాహస కృత్యాలతో, భయంకర సన్నివేశాలతో కూడిన మహత్తర చిత్రం:

ఠాకూర్ జర్నైల్‌సింగ్

విభిన్నమైన పాత్రలతో కూడిన సజీవ చిత్రము,

ధారాసింగ్ * షేక్ ముక్తార్ మరియు హెలెన్ * జయంత్ కమల్ మెహ్రా * ఇందిర * టుప్ టుప్

డైరెక్షన్ మహమ్మద్ హుస్సేన్

మ్యూజిక్. గణేశ్

శ్రీనివాస్ — విజయవాడ, వెంకటేశ్వర - గుంటూరు, సూర్యకృష్ణలక్ష్మి - విజయనగరం, న్యూటాకీస్ — నెల్లూరు

రోజూ 3 ఆటలు . ఆదివారం 4 ఆటలు

చిత్రా డిస్ట్రిబ్యూటర్స్‌ద్వారా అస్మిన్స్

ప్రతి ఉత్పత్తిదార్లకు ప్రభుత్వం తోడ్పాటు

పరిశీలకబృందం చేసిన సిఫారసుకు సూత్రప్రాయంగా కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16— దేశంలో ప్రతి ఉత్పత్తిని తగినంతగా పెంపొందించడానికై రైతులకు ప్రభుత్వం సహాయంచేయాలని పరిశీలక బృందం చేసిన సిఫారసును కేంద్రప్రభుత్వం సూత్రపాయంగా ఆమోదించింది.

ఇండియా ఏటా అరుకోట్ల రూపాయలను ప్రతి దిగుమతికి వినియోగిస్తున్నది దీనిలో అధికభాగం విదేశీమారకద్రవ్యం రూపంలో ఇర్చు అవుతున్నది.

ప్రతి పంటకు గిట్టుబాటుధర లభించేయటంవలన అవశ్యకత వున్నదని కూడా ప్రభుత్వం గుర్తించింది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. కె. షా అధ్యక్షతన ఏర్పాటైన పరిశీలక బృందం పెస్టిసైడ్స్ కమిటీవారు అనేకసవరణలు చేసే తీరును పరిశీలించి శాస్త్రీయ నివారిణి అ అనేకసవరణలు చేసే విధానాన్ని మెరుగుపరచడానికి కొన్ని సూచనలు చేసింది.

ప్రతి, సూక్ష్మ పరిశ్రమలు, ఇనుప మిల్లుల యంత్రాలు, కంట్రోల్పంటి వాటికి సంబంధించిన అంశాలను ఈ బృందం పరిశీలించింది.

ఈ బృందం చేసిన పెక్కు సిఫారసులను ప్రభుత్వం నిర్ణయాలు వేడు ప్రకటించబడ్డాయి.

పారిశ్రామిక ప్రతి దర నిర్ణయం విధానాన్ని రూపొందించే సందర్భంలో ప్రభుత్వం వాస్తవిక దృక్పథంతో ఈ దరలను నిర్ణయించాలని బృందంచేసిన సూచనను దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తుంది. ప్రతి సంవత్సరాలకి ముందుగానే దర నిర్ణయించాలన్న సూచనకూడా దృష్టిలో వుంచుకుంటుంది.

ప్రతిపంట అభివృద్ధి కార్యకలాపాలలో కెపాసిటీ కమిటీలకు సన్నిహిత సంబంధం వుండాలని, ప్రతి దరల నిర్ణయంలో రైతులను సంప్రతించాలని పరిశీలక బృందం చేసిన సిఫారసులను కూడా ప్రభుత్వం అంగీకరించింది.

ప్రతి ఎగుమతిలో పాలిన ఇన్పుడు ఇస్తున్న లైసెన్సుల సర్దుకిని రద్దుచేసి ఒకే సారి లైసెన్సు విధానాన్ని నూతన కూడా ప్రభుత్వం ఆమోదించింది.

మూడు విక్రయంపైఇప్పుడున్న నిర్బంధాలను తొలగించాలని, సూక్ష్మవస్త్రాల ఉత్పత్తిలో నిబంధనకి సంబంధించిన కొన్ని నిర్బంధాలను సడలించాలని, వస్త్రాలపైన, మూడుపైన మార్కులు వేసే పెక్కు నిబంధనలను తొలగించాలని బృందంచేసిన సిఫారసులను ప్రభుత్వం అంగీకరించింది.

ముకుందవరంలో వన్నుల వసూళ్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, సెప్టెంబర్ 16 — రంగంపేట సమితికి చెందిన ముకుందవరంలో 1966-67 సంవత్సరానికి వసూలు చేసిన అన్ని రకాల పన్నులు గతనెల 12వ తేదీనాటికే హుటికినూరుపాళ్లు వసూలు చేసినట్లు వి. డి. ఓ. శ్రీ గోదవరి సుబ్బారావు ప్రకటించారు. ఈ సంవత్సరం తూర్పు గోదావరి జిల్లాలో ప్రథమంగా హుటికి నూరుపాళ్ళు పన్నులను వసూలుచేసిన అదర్శగ్రామం ఇదేనని ముకుందవరం సర్పంచ్ శ్రీ వల్లభర్ల సత్తిరాజును అభినందిస్తూ జిల్లా కలెక్టరు లేఖ వ్రాసినట్టు కూడా ఆయన చెప్పారు.

ముకుందవరం పంచాయతీ గత నాలుగు సంవత్సరాలు హుటికి నూరుపాళ్ళు పన్నులు వసూలు చేసినదని సమితి సంచాయతీ విస్తరణాధికారి శ్రీ కె. వి. వి. నాగేశ్వరరావు తెలియచేశారు.

Full Food with a flair . . .



మోహన్స్ న్యూ "లైఫ్" అల్పాహార పదార్థాలు మొత్తం పటుంబానికి సంపూర్ణ పోషక పదార్థాలుగా పనిచేస్తాయి. నిత్యావసరములు, బలవర్ధకములగు ప్రోటీనులు, కార్బోహైడ్రేట్లు సమతుల్యములు. విటమిన్లు అన్నీ వీటిలో మేళవించి వున్నాయి. అనదానికి అవి అత్యుత్తమమైనవి.

110 సంవత్సరాలకు పైగా అనుభవంతో మా ఉత్పత్తులు ఖ్యాతి గాంచినవి.

డైయర్ మీకిన్ బ్రూవరీస్ లిమిటెడ్.

ఎస్టాబ్లిష్డ్ 1855

మోహన్‌నగర్, ఘజియాబాద్ (యు.పి.)

సోలన్ బ్రూవరీ — లక్నో డిస్టిల్లరీ — కసౌలీ డిస్టిల్లరీ

DMB-NP-18

ఏరియా సేల్స్ ఆఫీస్ : 142A/16, పెంబర్ గార్డ్‌రోడ్, సికిందరాబాద్. ఫోన్ : 73491 గ్రామ్స్ : బ్రూవరీ.



కాలుయల్ 18.95

ఎంతోసేపు తొడుక్కున్నా హాయిగానే వుంటుంది

మంచి స్టైలులో, ఎంతో సదుపాయంగా వుండాలనే పురుషులకు యీ బాటా జోళ్ళలో రెంటికి రెండూ వున్నాయి సంతృప్తి నిచ్చే అధునాతన డిజైన్లు, క్రొత్త పోకడలచేత మంచి చర్మంతో రాటికీ పోటికీ నిల్చి, చాలాకాలం మన్నేలా నేర్పుతో చేయబడ్డాయి మృదువుగా వుండి ఎంతసేపు తొడుక్కున్నా హాయిగా, సదుపాయంగా వుంటాయి. నేడే ఓ జత బహూకరించుకోండి



లాంగ్‌లైన్ ఎడ్‌గార్డ్ 20.95

Bata

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA—2.
Editor: Mania Venkateswara Rao.